VISALAANDHRA Phone No. 5301

ఉదయం ★★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర చందావివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 4-62	రు. 5-00
3 నెలలకు	13-86	15-00
6 నెలలకు	27-72	30-00
సంవత్సరమునకు	55-44	60-00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు

సంపుటి 21 సంచిక 51 | విజయవాడ 18-5-71 మంగళవారం | 6 పేజీలు 15 పై.

బీహారులో మరోమంత్రి రాజీనామా

పాట్నా, మే 17

బీహారు యస్. యస్ పి. మంత్రి శ్రీ ఇమామ్‌ఉల్ హైఖాన్ నేడు యస్. పి. డి. ప్రభుత్వానికి రాజీనామా చేశారు.

శ్రీ ఖాన్ కార్మిక నాయకులు ఏప్రిల్ 24న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ ఖాన్ రాజీనామాతో శ్రీ కర్పూరీ ఠాకూర్ ప్రభుత్వం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది.

ప్రజాతంత్ర హక్కులకై పోరాడే బంగ్లాదేశ్‌కు పూర్తి సహకారం

ప్రపంచ శాంతి సంఘ తీర్మానం

బుడాపెస్టు, మే 16

ప్రజాతంత్ర హక్కుల కొరకు, మూకుమ్మడి హత్యలకు వ్యతిరేకంగా తూర్పు బెంగాల్ జరుపుతున్న పోరాటానికి ప్రపంచ శాంతి సంఘం మహాసభ నేడు పూర్తి తోడ్పాటును ప్రకటించింది.

నాలుగు రోజులపాటు జరిగిన మహాసభ శాంతి ఉద్యమ కార్యక్రమాల తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానంలో తూర్పు బెంగాల్ ప్రజలకు ప్రాథాన్యత యిచ్చారు.

రమేష్‌చంద్ర ఎన్నిక

బుడాపెస్ట్, మే 16

ప్రపంచ శాంతి సంఘం ప్రధాన కార్యదర్శిగా భారత్‌కు చెందిన శ్రీ రమేష్ చంద్ర తిరిగి ఎన్నికైనారు. ఈయన మరో రెండు సంవత్సరాలపాటు ఈ పదవిలో కొనసాగుతారు. శాంతి సంఘం అధ్యక్షవర్గంను విస్తరించటం జరిగింది చైనాకు ఒక స్థానం ఖాళీగా అట్టిపెట్టారు.

బంగ్లాదేశ్ ప్రజలకు వ్యతిరేకంగా పాకిస్తాన్ జరుపుతున్న యుద్ధాన్ని ఆపు చేయాలనే డిమాండ్‌ను బలపరచనందిగా అంతర్జాతీయ శాంతిశక్తులకు మహాసభ పిజ్ఞప్తి చేసింది. భారతదేశానికి వచ్చిన శరణార్థులు తిరిగి స్వదేశం వెళ్ళేందుకు తోడ్పడాలని కోరారు.

వలసవాదం, జాతీయ వివక్షతలపై పట్టుల్ హన్ద్ ద్వానాలమధ్య ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ బంగ్లాదేశ్, భారత్‌లు రెండింటికి అంతర్జాతీయ సహాయాన్ని అందివ్వాలని కోరారు. తన స్వంత వనరుల నుండి అనేక మంది శరణార్థుల అవసరాలను భారత్ తీర్చలేదు. కాబట్టి దానికి కూడా సహాయాన్నివ్వాలని కోరారు.

మహాసభ ఆమోదించిన తీర్మానం పూర్తి పాఠం యిలా వున్నది:

తూర్పు పాకిస్తాన్‌లోని నిరాయుధులైన ప్రజలపై పెద్దయెత్తున పాకిస్తాన్ సాయుధదళాలు జరుపుతున్న మూకుమ్మడి హత్యలు ఇటీవల జరిగిన ఘటన లన్నింటికన్న చాలా విదారకరమయినది.

మొత్తం పాకిస్తాన్ జనాభాలో 56 శాతం వున్న పదిన్నరకోట్లమంది తూర్పుపాకిస్తాన్ ప్రజలు చాల సర్దర్యాలనుండి అన్యాయాలకు జాతీయ,భాష నిర్వాహణికి,సైనికపాలకుల, గుత్తపెట్టుబడిదారుల వలన, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు.

గత డిసెంబర్‌లో జాతీయ ప్రాంతీయ అసెంబ్లీలకు సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు తూర్పు పాకిస్తాన్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అవామీలీగ్ తూర్పు పాకిస్తాన్‌లోని అన్ని సీట్లలోనూ గెలుపొందటమేకాక జాతీయ అసెంబ్లీలో పూర్తి మెజారిటీ సాధించింది. తూర్పు పాకిస్తాన్‌కు స్వయం ప్రతిపత్తి యివ్వాలి. సామ్రాజ్యవాద కూటములలో పాకిస్తాన్ పాల్గొనరాదనే డిమాండ్ ప్రతిపాదనపైననే అవామీలీగ్ యీ విజయాన్ని సాధించింది.

ఎన్నికయిన ప్రజాప్రతినిధులకు అధికారం బదలాయించేబదులు రాజ్యాంగాన్ని రూపొందించటంతో ప్రారంభించి సైనిక నియంతలు ప్రతిష్టంభన సృష్టించారు దీర్ఘకాల సంప్రతింపులు ప్రారంభమయ్యాయి

ఒప్పందం కుదుర్చుకుంటానే అఖరు క్షణంలో సైనిక పాలకులు హఠాత్తుగా అవామీలీగ్‌ను పూర్తిగా నిషేధించి, ప్రజలందరిపైనా మూకుమ్మడి హత్యలను ప్రారంభించారు. ఈ పాశవిక దాడులు జరిగినప్పటికి ప్రజలు ఐక్యంగా నిలబడి, బంగ్లాదేశ్ అనే కొత్త దేశం ఏర్పడినట్లుగా ప్రకటించుకున్నారు.

బంగ్లాదేశ్‌పై పాకిస్తాన్ సాయుధ దళాలు బాంబులు, ఫిరంగులు, విమానాలతో భారీఎత్తున దాడులు చేశాయి, ప్రపంచ పత్రికలు, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కూడ ప్రవేశించకుండ చేశారు.

ఈ లోపుగా దాదాపు 20 లక్షల మంది శరణార్థులు సరిహద్దు ఆవలవున్న భారత్‌లోకి ప్రవేశించవలసి వచ్చింది.

ఈ రక్తపాతాన్ని నిలుపుచేసేందుకు

(మిగతా 2 వ పేజీలో)

ఉత్పత్తి పెంపుకు కంపెనీల చట్టంలో మార్పులు

రఘునాథరెడ్డి వివరణ

మద్రాసు, మే 17

వాస్తవంగా ఉత్పత్తి పెంపుకు వీలు కల్పించేటట్లు వుండేందుకు గాను కంపెనీల చట్టాన్ని రాసున్న కాలంలో మార్పుచేయటం జరుగుతుందని కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడిక్కడ తెలియచేశారు.

కంపెనీలచట్టం యిప్పటికి పేర్ హోల్డర్ల, మేనేజ్‌మెంటు ప్రయోజనాలనే క్రమబద్ధం చేస్తున్నది. ఆర్థికాభివృద్ధిని త్వరితం చేసేందుకు క్రియాశీలశక్తి అవసరం అని అన్నారు.

స్టాక్‌ఎక్స్ఛేంజ్ వ్యాపారం పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలో ఒక భాగం. సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో స్టాక్ ఎక్స్ఛేంజీలకు, పేర్లకు స్థానం లేదు. పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ దుష్పరిణామం, జీవన వాస్తవాలనుండి తప్పించుకునే మార్గాలను అవి కల్పించాయి. పెట్టుబడిదారీ వ్యవస్థవలన ఆర్థికం గాను, సాంఘికంగాను అభివృద్ధి చెందినప్పటికి అంతరంగిక పైరుద్యాలు కూడా అభివృద్ధి చెందుతుంటాయిఅనిఅన్నారు.

సత్యలైట్ల పేరుతో

నిర్బంధితులైన గిరిజనుల విడుదలకు చర్యలు

ప్రధాన మంత్రికి కమ్యూనిస్టు కార్యదర్శివర్గం లేఖ

హైదరాబాద్, మే 17

నక్సలైట్ కార్యకలాపాలలో పాల్గొన్నారనే సాకుతో అరెస్టు చేసిన అమాయక గిరిజన ప్రజలను విడుదల చేసేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రధాని కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం నేడు ఎర్రకోటమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీని కోరింది.

గత రెండు, మూడు సంవత్సరాలుగా విశాఖపట్నం, రాజమండ్రి, శ్రీకాకుళంజిల్లాలోని యితర నక్సలైట్‌లు పాల్గొన్నారనే సాకుతో 700 మంది గిరిజనుల దుస్థితిని తెలియచేస్తూ కార్యదర్శివర్గం ప్రధానమంత్రికి ఒక లేఖ రాసింది.

అమాయక పేద గిరిజన ప్రజలకు నక్సలైట్ కార్యకలాపాలతో సంబంధం లేదని వారిలో చాలమందిపై యింతవరకు పోలీసులు చార్జిషీటు దాఖలు చేయకపోవటం దీనికి రుజువు చేస్తుందని కార్యదర్శివర్గం పేర్కొన్నది.

సాధారణంగా పోలీసులు విచారణప్పుడు గిరిజనులను కోర్టు కుతీసుకురారు. అందుకు వారేవో సాకులు చెపుతారు. దానిలో కేసు వాయిదా పడుతుంది.

వారు విచారణలో వున్న వారు అనే పేరుతో గిరిజనులకు వస్త్రాలు యివ్వటం లేదు. దానినంత తిండి పెట్టటంలేదు అని ప్రధాని ప్రాసిన లేఖలో పేర్కొన్నారు.

కమ్యూనిస్టుసమితి కార్యదర్శివర్గం రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ జె. వెంగళరావును కలుసుకొని, ఆయనకు యీ విషయాన్ని తెలియచేశారు. సమస్యను సానుభూతితో పరిశీలిస్తానని హోంమంత్రి హామీ నిచ్చారు.

400 మంది హాజరు

మంగళాపురం రాజకీయ పాఠశాలకు

మంగళాపురం, మే 17

మంగళాపురంలో జరుగుతున్న యువజన రాజకీయ పాఠశాలకు 18 జిల్లాల నుండి 400 మంది యువజనులు హాజరయ్యారు.

మారుమూలనవున్న ఆదిలాబాద్ జిల్లా నుండి 29 మంది హాజరుకావడం విశేషం. ఇకముందు పాఠశాలకు వచ్చేవారికి ప్రవేశం వుండబోదని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ దాసరి నాగభూషణరావు తెలియచేశారు.

ఉక్కు ఉత్పత్తికై సమగ్ర పథకం

న్యూఢిల్లీ, మే 17

వచ్చే 20సంవత్సరాలలో ఇనుము, ఉక్కు ఉత్పత్తికై ఒక సమగ్ర పథకాన్ని తయారు చేయాలని భారత ఇంజనీరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ సత్యపాల్ నేడు సూచించారు.

ఇంజనీరింగ్ పరిశ్రమ ముడిసరుకులపై జరుగుతున్న సమావేశానికి అధ్యక్షతవహిస్తూ ప్రస్తుతం మనదేశంలో తలకు 12 కిలోల ఉక్కు మాత్రమే తయారవుతున్న దన్నారు.

దేవతా వస్త్రాలు

ఏది ఏమైనా తమపార్టీని రద్దు చేసుకునేదిలేదని సిండికేట్ నాయకుల ప్రకటన. —వార్త.
(టైమ్స్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో.)

ఉపాధ్యాయులపై మంత్రి కాకాని కక్ష

గుంటూరు, మే 17

ఉపాధ్యాయులు బాధ్యతారహితంగా సమ్మెలో చేరారని. వారిని పరిస్థితిలోను క్షమించరాదని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్నసాయంత్రం యిక్కడ అన్నారు.

వి. యిడి. కాలేజీలో నిన్న సాయంత్రం జరిగిన ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల మహాసభలో ఆయన ప్రసంగించారు.

సమ్మె విషయాన్ని ప్రస్తావిస్తూ ఉపాధ్యాయులు తమ గౌరవాన్ని నిలుపుకొనక సమ్మెలో చేరారు. పరీక్షలను గూడ నిర్వహించకుండా సమ్మెలో చేరినందుకు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి వారి పంతి చూడాలని మంత్రి సలహా యిచ్చారు.

"ప్రభుత్వం సర్దర్లకు జీతాలు కొంత వరకు పెంచింది. గనుకనే అగ్రికల్చరల్ అసిస్టెంట్లు మాకింత కేడా ఏమిటని అడుగుతున్నారు. వెటర్నరీ కాంపౌండర్లు తదితర నిర్వింది మీ ఆచూకీ లేకుండా సమ్మెలో చేరారా?" అని సర్దర్లను నిగ్గదీసి బెదిరించారు.

"సమ్మెను శ్రీరాములుగాని, ఐ. బి. రామకృష్ణారావుగాని నడపడం లేదు. కమ్యూనిస్టు పార్టీయే నడుపుతున్నది. సమ్మె నాయకులు ఆ పార్టీకి లొంగిపోయారు" అని ఆయన అన్నారు.

శ్రీరాములు తదితర నాయకుల ప్రగల్భాలకు మోసపోక సమ్మెను విరమించి పనులలో చేరాలని, ప్రభుత్వం సమయం చూచి జీతం పెంచితే పెంచగలదని ఆయన సలహా యిచ్చారు.

మంత్రికారుపై టమోటాలు

మహాసభలో పాల్గొని వస్తున్న మంత్రికి వ్యతిరేకంగా సమ్మె చేస్తున్న 200 మంది ఉద్యోగులు నిరసన ప్రదర్శన జరిపారు. కొందరు మంత్రి కారుపై టమోటాలు విసిరారు. "బ్రహ్మానందరెడ్డి డౌన్ డౌన్" "కాకాని డౌన్ డౌన్" అని నినాదాలు యిచ్చారు.

విముక్తిసేనచే 80 మంది పాక్ సైనికుల హతం

ఆయుధ సామాగ్రి, ట్రక్కుల స్వాధీనం

అగర్తాల, మే 17

విన్న బంగ్లాదేశ్ తూర్పు రంగంలో విముక్తిసేనలు పాక్ సైన్యంపై దాడులు జరిపాయి. 80 మంది పాక్ సైనికులను హతం చేశారు. 6 యాంపీదియన్ ట్రక్కులను స్వాధీనం చేసుకున్నారు. ఒక ట్రక్కును నాశనం చేశారు.

కొమిల్లాజిల్లా కాస్బాప్రాంతంలో మూడు ట్రక్కులు స్వాధీనమయ్యాయి ఒకతెప్పెన్‌తో సహా 23 మంది పాక్ సైనికులను హతం చేశారు.

సిల్హెట్‌లో పాక్ సైనికులు 60 మంది మరణించారనీ, ఒక ట్రక్కును విముక్తి సైనికులు ధ్వంసం చేశారనీ తెలుస్తున్నది. ఇక్కడ మరొక 3 ట్రక్కులు విముక్తి సేనలకు ఎట్టుబడినాయి. అయితే వాటిలోని పాక్ సైనికులంతా తప్పించుకుని పారిపోగలిగారు. కాని వారు అక్కడ అనేక బుల్లెట్లు 3 తుపాకులు వదిలిపోయారు. లక్షమ్ నొఖాలీ రోడ్డు పై రాత్రివేళ ఒక వంతెనను పేల్చివేశారని విముక్తిసేన సన్నిహిత వర్గాలు తెలిపాయి.

2 కుటుంబాల దారుణహత్య

ఇలా ఉండగా సరిహద్దుదాటి వస్తున్న రెండు కాందిశీక కుటుంబాలలోని 13 మందిని పాక్ సైనికులు నిర్దాక్షిణ్యంగాకాల్చివేసారు. కొమిల్లాజిల్లా గాజిపూర్ గ్రామం నుండి ఈ కాందిశీకులు సురక్షితమార్గంనుండి రాలేకపోయినందువల్ల పాక్ కసాయిమూకల బుల్లెట్లకు బలిఅయిపోయారు.

చిట్టగాంగ్‌జిల్లానుండి క్రొత్తగా వచ్చిన కాందిశీకులు బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న పాక్ దారుణాలు గూర్చి మరికొన్ని వివరాలిచ్చారు.

పాక్ సైన్యం గ్రామీణ ప్రాంతా

(మిగతా 2 వ పేజీలో)

ఉష్ణోగ్రత

విజయవాడలో మే 17వ తేదీన అత్యధిక ఉష్ణోగ్రత 90 ఫారన్ హీట్ డిగ్రీలు.

'మే 21 న మృతవీరుల దినం జరపండి'

ఉద్యోగులకు జె.సి.ఇ. పిలుపు

హైదరాబాద్, మే 17

మే 21 వ తేదీని రాష్ట్ర వ్యాపితంగా 'మృతవీరులదినం' పాటించాలని గత రెండు రోజులుగా ఇక్కడ సమావేశమయిన జె. సి ఇ. ఉపసంఘం పిలుపిచ్చింది.

ఈ నెల 12 వ తేదీన తిరుపతిలో పోలీసుల బుల్లెట్లకు ఒక ఉద్యోగి బలిఅయిన విషయం పాఠకులకు విదితమే.వి చక్షణారహితంగా పోలీసులు జరిపిన కాల్పులను ఉపసంఘం ఖండించింది. అక్కడి డి. యస్. పి.ని సస్పెండ్ చేసి, ఆపటనపై విచారణ జరపాలని డిమాండ్ చేసింది. ఉపసంఘం నిర్ణయాలను కన్వీనర్ శ్రీ ఐ. వి. రామకృష్ణారావు వివరించారు.

11 వ తేదీన ఉద్యోగులు ప్రదర్శనలు, బహిరంగసభలు నిర్వహిస్తారనీ పోటాలన్ని ఉధృతం చేయడానికి ప్రతిపాదనలు జారనీ ఆయన చెప్పారు.

25 వ తేదీలోగా నయినా ప్రభుత్వం తమ కోర్కెలను అంగీకరించక పోతే ఉద్యోగులు మరిన్నిరకాలుగా సన్నద్ధం కావాలని జె. సి. ఇ. ఉపసంఘం పిలుపిచ్చింది.

ఈ క్రింది కార్యక్రమాన్ని ఉపసంఘం సూచించింది.

సమ్మె విచ్ఛిన్నకులు, దొంగవసిబారిపద్ధతి ఉధృతమయిన పికెటింగ్ చెయ్యాలి. బహిరంగసభలు నెప్పాటుచేయడం ద్వారా ప్రజా కార్యకలాపాల్లో పాల్గొని, దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం, సంపద కేంద్రీకరణ, పన్నుల ఎగవేత ఈ సమస్య లన్నీటిని పరిష్కరించడానికి ప్రభుత్వ అసమర్థత తదితర విషయాలను ప్రజలకు వివరించాలి,

మంత్రులు పర్యటించే అన్నిచోట్ల ప్రదర్శనలు జరిపి పరిస్థితి తీవ్రతను తెలపాలి,

హైదరాబాద్‌లో గవర్నర్‌కు జె. సి. ఇ. తరపున మెమొరాండం ఇవ్వటానికి ప్రదర్శన జరుగుతుంది. తేదీ త్వరలోనిర్ణయిస్తారు.

మంత్రి పదవుల సంబోధనలో మార్పు

న్యూఢిల్లీ, మే 17

కేంద్ర మంత్రివర్గ సభ్యుల పదవుల సుద్దేశించి అధికార పత్రాలలో ప్రస్తుతం ఉపయోగించే "రోమన్ స్క్రిప్టు"స్థానే ఇకనుంచి హిందీ పదాలు వాడతారు. క్యాబినెట్ సెక్రటేరియట్ నేడీ విషయం తెలిపింది.

ఇకనుండి శ్రీమతి గాంధీ పదవిని "ప్రధాన్ మంత్రి" (హిందీ శబ్దం) అని సంబోధిస్తారు, వ్యవసాయ మంత్రిని "కృషి మంత్రి", ఆర్థికమంత్రిని "విత్త మంత్రి" రక్షణ మంత్రికి "రక్ష మంత్రి" విదేశీ వ్యవహారాల మంత్రికి "విదేశ్ మంత్రి" అని వ్యవహరిస్తారు.

ఇంగ్లీషు, హిందీలలో పార్లమెంటు సభ్యులు ప్రశ్నలు వేసేటప్పుడు ఈమార్పును గుర్తించి పై విధంగా సంబోధించాలని లోక్ సభ, రాజ్యసభ కార్యదర్శులు తెలిపారు.

వివిధ పత్రాలతోపాటు పార్లమెంటులో సావధాన తీర్మానాలు తదితర తీర్మానాల సందర్భంలో పై విధంగానే సంబోధిస్తారు.

క్యాబినెట్ సెక్రటేరియట్ పేరును "మంత్రి మండలి సచివాలయం"గా మార్చారు. మంత్రిత్వాలను "మంత్రాలయ" శాఖలను "విభాగ్" అని కొత్త సంబోధన పెడ్తూ ప్రభుత్వ విజ్ఞప్తులను రాష్ట్రపతి పరిశీలిస్తారు.

ఈ మాసాంతంలో మంత్రివర్గ పునర్నిర్మాణం జరగడంతో ఉభయ సభలలో ప్రశ్నలకు సమాధానాలిచ్చే మంత్రులకు సంబంధించి కొన్ని మార్పులు జరిగాయి.

ప్రస్తుత పదాలకు సరిపోయే హిందీ పదాలు ప్రవేశపెట్టినా, "రైల్, బ్యాంకింగ్, పెట్రోలియం, ఎలక్ట్రానిక్స్" మొదలయిన పదాలు ఎప్పటి మాదిరిగానే ఉంటాయి.

ప్రధాని, రాష్ట్రపతుల భవనాలను "ప్రధాన మంత్రి సచివాలయం", "రాష్ట్రపతి సచివాలయం" అని వ్యవహరిస్తారు.

బంగ్లాదేశ్‌లో ఇస్లాం పేరుతో వేలాది ముస్లింల హత్య

హైదరాబాద్ సంఘీభావ సభలో శ్రీ మొహిత్ సేన్ విమర్శ

హైదరాబాద్, మే 17

ఇస్లాం పేరుతో బంగ్లాదేశ్‌లో వేలాది ముస్లింలు హత్య చేయబడుతున్నారని కమ్యూనిస్టు నాయకులు శ్రీ మొహిత్ సేన్ విమర్శించారు.

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఇచ్చిన పిలుపు ననుసరించి హైదరాబాదు నిటీ కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన 15 వ తేదీ సాయంత్రం సుల్తాన్ బజార్‌లోని క్లాక్ టవర్ వద్ద బహిరంగసభ జరిగింది.

జాతీయ సమితి సభ్యులు శ్రీ మొహిత్ సేన్ అధ్యక్షత వహించారు.

నగర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి, శ్రీ కె ఎల్. మహేంద్ర ప్రసంగిస్తూ బంగ్లాదేశ్‌లోని ప్రస్తుతపరిస్థితులకు యాహ్యాఖాన్‌దే పూర్తి బాధ్యతఅని స్పష్టీకరించారు బంగ్లాదేశ్‌లోని హిందువులు, ముస్లింలు ఒకే మనిషిగా నిలిచి, యాహ్యాఖాన్ నాయకత్వానవున్న సైనిక మూకకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని చెప్పారు.

బంగ్లాదేశ్ సమస్యే పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారమని ఎవరైనా భావిస్తే వారు పొరపాటు పడినవారౌతారు. బంగ్లాదేశ్ ప్రజల లక్ష్యాన్ని బలపరచవలసిందిగాను సైనిక మూరాపై జరుపుతున్న పోరాటంలో వారు విజయం సాధించేందుకు సహాయం చేయవలసిందిగాను ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ మొహిత్ సేన్ మాట్లాడుతూ ఇస్లాం పేరుతో బంగ్లాదేశ్‌లో వేలాది ముస్లింలు హత్య చేయబడుతున్నారని చెప్పారు. అది బంగ్లాదేశ్ ప్రజల జీవన్మరణ పోరాటమే కాదు. భారత ప్రజల పోరాటం కూడాను అని అన్నారు.

ఈ హింసాకాండను ప్రజల నెత్తిన రుద్దారు. ప్రజలు బ్యాలెట్ ద్వారా తమ తీర్పు నిచ్చారు తమ తీర్పును గౌరవించక, పాలక వర్గం బంగ్లాదేశ్ ప్రజలను మూకుమ్మడిగా హత్య గావించడానికి పూనుకున్నప్పుడు ఆత్మ రక్షణకు ఆయుధాలు చేబూనారు అని మొహిత్ సేన్ చెప్పారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో ప్రత్యేక కృషి

కేంద్రమంత్రి కురేషి వెల్లడి

న్యూఢిల్లీ, మే 17

విశాఖ ఉక్కు కర్మాగార నిర్మాణాన్ని త్వరితంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలుచేస్తుందని రైల్వేశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహ్మద్ కురేషి తెలియచేశారు.

సేలం, హోస్పేట్ కర్మాగారాలను కూడ త్వరితంగా నిర్మించేందుకు ప్రయత్నాలు చేయటం జరుగుతుందని అన్నారు.

దేశంలో ఉక్కు అవసరాల కొరతను తొలగించేందుకు చిన్న ఉక్కు కర్మాగారాలను, ఎలక్ట్రిక్ వర్నేస్ కర్మాగారాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదని మహమ్మద్ కురేషి తెలియచేశారు.

ఉక్కుకొరత నివారణకు పరిష్కారం దిగుమతులు కాక దేశంలోనే ఉత్పత్తిని పెంపుదల చేయటంలోనే వున్నదని పేర్కొన్నారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలకు ముడిసరుకులు అన్న అంశంపై సమావేశాన్ని శ్రీ కురేషి ప్రారంభించారు.

ఉక్కుకొరత ఉన్నందువలన విదేశాల నుండి దిగుమతిచేసుకునేందుకు ఉదారంగా అనుమతిచ్చారు. అయితే స్వయం సమృద్ధి చెందేందుకు ప్రయత్నాలు చేయాలి.

విశాఖపట్నం, సేలం, హోస్పేటలలోఉక్కు కర్మాగారాలను సాధ్యమయినంత త్వరలో పూర్తి చేసేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేయడం జరుగుతుందని అన్నారు.

ఇంజనీరింగ్ ఆసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సత్యపాల్ మాట్లాడుతూ ఉపాధికల్పనా అవకాశాలను స్పష్టంచేందుకు ఉక్కును ఎక్కువగా ఉపయోగించే ప్రయత్నాలు చేయాలని అన్నారు.

బంగ్లాదేశ్ సహాయనిధికి చలనచిత్రోత్సవం

విజయవాడ—శ్రీనివాస మహల్‌లో

నేడు 18-5-71 మంగళవారం 3 ఆటలు

రవీంద్ర ఆర్టు పిక్చర్స్ ధర్మదాత

దర్శకత్వం ఎ. నాగేశ్వరరావు, కాంచన

రేపు 19-5-71 బుధవారం 3 ఆటలు

రాజలక్ష్మి ప్రొడక్షన్స్ వీరాభిమన్యు

ఎన్నికలు: ప్రతి ఆటకు ఒక గంటముందు రిజర్వుడ్ క్లాసుకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

వేలాదిగా ప్రదర్శనలకు హాజరై బంగ్లాదేశ్ సహాయ నిధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

"విశాలాంధ్ర" విజయవాడ

ట్రాన్స్‌పోర్టు కావలెను

ఖర్చులు మినహా ప్రతిరోజూ రు. 200/- పైగా సంపాదించగోరు ట్రాన్స్‌పోర్టు స్లీప్ట్ ఓనర్సు ఒరిస్సా ముడి ఇనుమును 3 సం॥ కంట్రాక్టుకు సరఫరా చేయుటకు కావలెను. వివరములు తెలుసుగోన గోరువారు ఈ క్రింది విలాసమున ఈనెల 21వ తేది నుండి 23వ తేదీ వరకు ఉ॥ 10 గం॥ల నుండి 1 గం॥ వరకు సాయం॥ తము 3 గం॥ నుండి 5 గం॥ల వరకు స్వయముగా సంప్రదించవచ్చును

ఆర్. చంద్రశేఖరరావు
హోటల్ శంకర్ (క్యాంప్)
పోను నెం 20712, గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి. రహదార్లు, భవనముల శాఖ.

Proceedings No. 25694/D3/60.
Dated 4-5-71.

సవరణ

చిట్ బెండరు నోటీసు నెం. 25694/డి-3/60 తేది 17-4-71 నకు సవరణ.

పై నుదహరించిన చిట్ బెండరు నోటీసులో (1) వరియు (2) అయిటములలో పేర్కొనిన పనులపేర్లు. ఈ క్రింది విధముగా మార్చ బడినవి.

పనిపేరు :- "రాజమండ్రి, కాకినాడ రోడ్డు మైలు 29/4 (కి. మీ. 47.2)లో సామర్లకోట వద్ద రైల్వే ఓవరు బ్రిడ్జికి ఎప్రోచ్‌రోడ్లు చేయుటకు

పై పనికి కట్టవలసిన ధరవత్తు సొమ్ము రు. 45 000/- ఈ పనికి బెండరు పెట్టుటకు I. II మరియు అనుభవములు III తరగతుల కంట్రాక్టర్లు అర్హులు బెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతోసహా రు. 108/- పని పూర్తిచేయు కాలము 24 మాసములు.

మిగతా వివరములలో మార్పులేదు.

ఫర్ సూపరింటెండింగ్ ఇంజనీర్,
పి.డబ్ల్యు.డి. (రహదార్లు & భవనములశాఖ)
కాకినాడ సర్కిల్, కాకినాడ.

విజయవాడ లాఠీ ఛార్జీలో గాయపడిన ఉద్యోగులు

లింగంగుంట సుబ్బారావు
విద్యుత్ శాఖ

జె. సింహాచలం
ఉపాధ్యాయుడు

కేంద్ర కార్మిక సంఘాల సమైక్య పోరాటసన్నాహాలు

కలకత్తా, మే 16

వేతనాలను ఉత్పాదకశక్తికా ముడిపెట్టడం, వేతనస్థంభన, వగైరా ప్రతిపాదనలను అమలుజరపడానికి కేంద్రం చేయబోతున్న ప్రయత్నాలను ప్రతిఘటించడానికి అన్ని కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్త పోరాటం చేయబోతున్నవి.

ఆ విషయమై ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల గురించి చర్చించడానికి యీ నెల 18, 19 తేదీలలో ఢిల్లీలో ఎ ఐ టి.యు.సి; సి. ఐ టి. యు; యు. టి. యు. సి; హెచ్. ఎమ్ ఎస్. ల ప్రతినిధులు సమావేశం కాబోతున్నారు.

ప్రభుత్వ ప్రతిపాదనలను ప్రతిఘటించడానికి చేపట్టవలసిన పోరాటం తీరు తెన్నుల గూర్చి చర్చించడానికి విశాల ప్రాతిపదికపై ఢిల్లీలోనే మరో సమావేశం జరుగుతుంది.

ఈ విషయమై ఎ. ఐ టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ డాంగే రూపొందించిన ప్రతిపాదనలను పైన పేర్కొన్న అన్ని కేంద్ర కార్మిక సంఘాలు అంగీకరించాయి.

ప్రతిపాదన వివరాలు

శ్రీ డాంగే ఈ ప్రతిపాదనలను సర్క్యులర్ రూపంలో అన్ని కార్మిక సంఘాలకు పంపిణీ చేశారు. ఆ సర్క్యులర్‌లో ఇలా వుంది

"అమెరికా, బ్రిటన్, జపాన్‌లాంటి పెట్టుబడిదారీ దేశాలు ద్రవ్యోల్బణం, అధిక ధరల సమస్యలను పరిష్కరించడానికి ఏ పద్ధతులను అవలంబిస్తున్నవో భారత ప్రభుత్వం కూడా అదే విధానాలను అవలంబిస్తున్నది. మన ప్రభుత్వం అవలంబించే ఈ విధానాలను ఇప్పుడే ప్రతిఘటించకపోతే, అవి శ్రమజీవుల ప్రయోజనాలకు హాని కలిగించడమేకాక, జాతీయ ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి కూడా ఉపయోగపడవు.

ద్రవ్యోల్బణం, అధిక ధరల సమస్యలను పరిష్కరించడానికి పోరాడవలసిన అవసరం వుందని యీనాడు దేశంలోని ప్రతిఒక్కరూ భావిస్తున్నారు.

ఈ సమస్యలు ముఖ్యంగా కార్మిక వర్గానికి, సకల శ్రామిక జనావళికి మరీ ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ఎండు కంటే కరువుకత్తేలు, బోనస్‌లు, వేతనాల హెచ్చింపు - ఇలాంటివి ఎంత జరిగినప్పటికీ అవి వాస్తవ వేతనాలను పుష్టించలేవు.

భారత ప్రభుత్వం పై ప్రతిపాదనలను రూపొందించడం ద్వారా, ఇటీవల ఎన్నికల్లో ప్రజానీకానికి చేసిన "పవిత్ర వాగ్దానా"లనుంచి వెనక్కు వెళ్ళిపోతున్నది.

ఈ పరిస్థితుల దృష్ట్యా, సకల కార్మిక సంఘాలు, కార్మికులు సమావేశమై, చర్చలు జరిపి, ఈ పెట్టుబడిదారీ ప్రభుత్వ దాడిని తిప్పికొట్టడానికి సన్నద్ధం కావలసిన అవసరం వుంది."

తెలంగాణాలో పంచాయతీ ఉద్యోగుల సమ్మె

హైదరాబాదు, మే 16

తెలంగాణా ప్రాంతంలో పంచాయతీరాజ్ ఉద్యోగులంతా సమ్మె కొనసాగిస్తున్నారని తెలంగాణా ఎన్. జి. వో. సంఘాధ్యక్షులు శ్రీ రామకృష్ణారెడ్డి నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇటీవల కొన్ని పత్రికలలో ఉద్యోగులను తప్పుదారిపట్టించే విధంగా వచ్చిన ప్రకటనలను ఆయన ఖండించారు. అలాంటి ప్రకటనలపట మోసపోవద్దని ఉద్యోగులను ఆయన హెచ్చరించారు.

ప్రభుత్వ నిరంకుశ మొండి వైఖరి దృష్ట్యా సమ్మెను మరింత ఉధృతంగా ఐక్యతతో దృఢంగా కొనసాగించాలిందిగా ఉద్యోగులను ఆయన పిలుపు నిచ్చారు.

విజయవాడలో ఉద్యోగుల సభ

విజయవాడ, మే 16

సమ్మె చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు నేటి సాయంత్రం పట్టణంలో ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనానంతరం ఎన్. జి. వో. హోము ముందు జరిగిన బహిరంగసభకు ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రీ యం. నారాయణరావు అధ్యక్షత వహించారు.

సభలో ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ, ముఖ్యమంత్రి మొండి వైఖరిని నిరసిస్తూ సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కె. ఎస్. ఎస్. మూర్తి, శ్రీ టి. వెంకటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. (వి. వి.)

హల్లికేరి అంత్యక్రియలు

హుబ్లి, మే 16

నిన్న మరణించిన మైసూరు కాంగ్రెస్ మండలి అధ్యక్షులు శ్రీ హల్లికేరి భౌతిక దేహానికి నేడు అంత్యక్రియలు జరిపారు.

శాంతి సంఘం

(1 వ పేజీ తరువాయి)

శాంతి శక్తులు, ప్రజలు వెంటనే తగు చర్యలకు సిద్ధంకావాలి. అంతర్జాతీయ సహాయం బంగ్లాదేశ్‌తో పాటు, తన స్వంత వనరులతో అనేకమంది శరణార్థుల అవసరాలను ఒంటరిగా తీర్చలేని భారతదేశానికి కూడ వెంటనే వంపాలి.

బంగ్లాదేశ్ బాధితులకు రెడ్‌క్రాస్. యితర అంతర్జాతీయ సహాయాన్ని సంస్థల సహాయాన్ని యివ్వటానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి లభించే విధంగా అంతర్జాతీయ జోక్యం చేసుకోవాలి. అవామీలీగ్ నాయకులు, ఎన్నికయిన ప్రజా ప్రతినిధులు, ముఖ్యంగా బంగ్లాదేశ్ నాయకులుగా గుర్తింపబడి, ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వం కస్టడీలో వున్న షేక్ ముజిబుర్‌రహ్మాన్ ప్రాణాలను రక్షణ కల్పించాలి. వారికి ఎటువంటి హాని తలపెట్టరాదు

బంగ్లాదేశ్‌లోని అనేక ప్రాంతాలను నాశనం చేసే పాకిస్తాన్ ప్రభుత్వ విధానాన్ని వెంటనే నిలుపు చేయాలి. బంగ్లాదేశ్ ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జరుపుతున్న భారీ యుద్ధాన్ని నిలుపు చేయంటలోనూ, భారత్‌లోకి ప్రవేశించిన శరణార్థులు తిరిగి స్వదేశం వెళ్ళేందుకు అవసరమయిన పరిస్థితులను సృష్టించడంలో ప్రపంచ శాంతి శక్తులు విజయవంతం కావాలి.

మెడల్ బహూకరణ

నిన్న రాత్రి ఫ్లీనరీ సమావేశంలో ఎంట్రాడిస్ పతకాన్ని తూర్పు బెంగాల్ ప్రజల వీరోచిత పోరాటాన్ని హర్షిస్తూ బహూకరించడం జరిగింది అమెరికాలో బ్లాక్‌పాంథర్ ఉద్యమానికి, ఏంజిలా దేవిస్‌కు, ఇజ్రాయిల్ దురాక్రమణలో బాధితులకు గురైన జోర్డాన్ ప్రజలకు, దక్షిణాఫ్రికాలో జాత్యహంకార దౌర్జన్య చర్యలకు గురైన ప్రజలకు కూడా ఈ పతకం ఇవ్వటం జరిగింది. బంగ్లాదేశ్ ప్రతినిధివర్గ నాయకులు శ్రీ సమీద్ అజాద్ ఈ బహుమతిని ప్రపంచ శాంతిసంఘ అధ్యక్షవర్గ సభ్యురాలైన బనా బెల్లాబ్యూమ్ నుండి స్వీకరించారు

మిదాం బ్యూమ్ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ "ప్రపంచ శాంతి సంఘం మీ పోరాటంలో మీపక్షాన ఉన్నది. ఎన్ని కష్టాలెదైనా ఓర్చి మీరు పోరాటాన్ని కొనసాగింతురన్నారని మాకు తెలుసు.

వీరోచిత యోధులకు జయం కలగాలి. వారికి మా సోదర సంఘీభావం తెలపండి అని అమె హామీ యిచ్చారు.

బంగ్లాదేశ్ ప్రతినిధి తమ ప్రజల పోరాటం ఆశయాలను వివరించారు.

తన ప్రసంగాన్ని ఆయన జై బంగ్లా నినాదంతో ముగించగా - సభలో 76 దేశాలు 40 అంతర్జాతీయ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 700 మంది ప్రతినిధులు హర్షధ్వానాలు చేశారు.

ప్రపంచంలో ఎక్కడా ఎప్పుడు మళ్ళీ ఇంత క్రౌర్యం జరగకుండా చూడాలని మేం చెయ్యగల్గినంతా చేస్తున్నాం అని మదంబ్యూమ్ అన్నారు.

శాంతిసంఘానికి చెందిన ప్రతినిధిసంఘం లోనుకూడా తూర్పు బెంగాల్ ప్రజల బాధల్ని గురించి ప్రస్తావించడం జరిగింది, తూర్పు బెంగాలి ప్రజా పోరాటానికి ఎత్చిమానియా, అఫ్రికా, అమెరికా దేశాల ప్రతినిధులు తూర్పు బెంగాల్ ప్రజల పోరాటానికి పూర్తి సంఘీభావం ప్రకటించారు.

సంఘీభావ ప్రకటనకు సంబంధించి భారత్ శాంతి సంఘం సమర్పించిన ఒక ప్రకటనపై బరోపా దేశాలు, సూడాన్, అరబ్, ఎమన్, సిరియా, జోర్డాన్, లెబనాన్, ఇరాన్, క్యూబా, థాయిలాండ్, లావోస్ దేశాల ప్రతినిధి వర్గాలు సంతకాలు చేశాయని పి. టి. ఐ వ్రాస్తున్నది.

ఢిల్లీలో ప్రతుల మహాసభ

వచ్చే సంవత్సరం శాంతిసంఘం అధ్వర్యాన ఢిల్లీలో ఆసియా రైతుల మహాసభలు ఏర్పాటు చేసి తూర్పు బెంగాలీ రైతాంగం బాధల్ని గూర్చి చర్చించాలని పార్లమెంటు సభ్యులు శ్రీ శశిభూషణ్ చేసిన ప్రతిపాదనను నిన్నరాత్రి ఆమోదించడం జరిగింది.

జనవాక్య సేకరణకు భషానీ విజ్ఞప్తి

బంగ్లాదేశ్, మే 17

ఐక్యరాజ్య సమితి ఆధిపత్యాన స్వతంత్ర బంగ్లాదేశ్ సమస్యపై జనవాక్య సేకరణ జరపవలసిందిగా భారతీయ అవామీపార్టీ నాయకుడు మౌలానా భషానీ అధ్యక్షులు యాహ్యాఖాన్‌ను కోరారు.

బంగ్లాదేశ్‌లోని ఒక ప్రాంతంలో విలేకరులతో మాట్లాడుతూ బంగ్లాదేశ్ వ్యవహారంలో భారతదేశానికి సంబంధం లేదని తాను అంగీకరిస్తానని అన్నాడు. శరణార్థులకు సహాయం మానవతా దృక్పథంతోనే చేస్తున్నది. ఈ సహాయాన్ని మేము అభినందిస్తాం అని 80సంవత్సరాల భాషానీ అన్నారు.

భారతదేశానికి వ్యతిరేకంగా పశ్చిమ పాకిస్తాన్‌పై సైనిక నాయకులు, యితర స్వార్థపరవ్యక్తులు విషప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. అయితే వాస్తవ మేమంటే స్వాతంత్ర్య మనేది రైతులు, కార్మికులు, విద్యార్థుల, యువకుల, మహిళల, మేధావుల, అన్ని జాతుల ఉమ్మడి డిమాండ్ అని శ్రీ భషానీ వివరించారు.

బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్యం కావాలనే డిమాండ్‌తో భారతదేశానికి ఎటువంటి సంబంధంలేదు, బంగ్లాదేశ్‌లో జరుగుతున్న వాస్తవ సంఘటనలను అణగద్రొక్కేందుకు విషప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

ఈ విషయంపై జనరల్ యాహ్యాఖాన్‌కు ఏవైనా అనుమానాలు వుంటే ఐక్యరాజ్య సమితి అధ్వర్యాన బంగ్లాదేశ్‌లో జనవాక్య సేకరణ జరుపవచ్చును. అటువంటి జనవాక్య సేకరణే జరిగితే 95 మంది బంగ్లాదేశ్ ప్రజలు స్వాతంత్ర్యాన్ని కోరుకుంటున్నారని వచ్చిన పాకిస్తాన్ సైనిక పాలకులు గుర్తించ గలిగారు.

పశ్చిమ పాకిస్తాన్ సైన్యం జరిపిన ఘాతుకాలు స్ఫురణకువచ్చినవెంటనే భషానీముఖం కోపోద్రిక్త మయింది. అయన యిలా అన్నారు. సైన్యం పాశవికత్వాన్ని మీరు చూస్తే జడుసుకుని మంచం ఎక్కుతారు. ఈ ఎత్తులు అబ్బాధాలాల వినీ. చూసిన తరువాత కోపం పట్టలేకపోయాను.

సోషలిస్టు దేశాలకు విజ్ఞప్తి

బంగ్లాదేశ్ సంఘటనలో జోక్యం చేసుకుని మూకుమ్మడి హత్యలను నిలుపు చేయవలసిందిగా సోవియట్ యూనియన్ వంటి సోషలిస్టు దేశాలకు విజ్ఞప్తి చేశారు. జనరల్ యాహ్యాఖాన్ అమానుష చర్యలనుండి ప్రజలకు అవసరమయిన రక్షణ కల్పించాలి. బంగ్లాదేశ్ ప్రజలకు సహాయం చేసేందుకు యీ దేశాలు ముందుకు రావాలి.

స్వార్థపరవర్గాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలకు సోషలిస్టు దేశాలు సహాయం చేయకపోతే అవి విఫలమవుతాయి. తాను విజ్ఞప్తులు చేసిన దేశాలు. పాశవికదాడులు కొనసాగుతున్నప్పటికి పాకిస్తాన్‌కు సహాయాన్ని చేస్తే వారి ప్రయోజనాలు దెబ్బ తింటాయి

స్వాతంత్ర్యం కొరకు పోరాడాలనే దృఢ నిర్ణయాన్ని భషానీ ప్రకటించారు.

నియంతృత్వ పాలకుల కబంధ హస్తాల నుండి ఎడున్నర కోట్లమంది బంగ్లాదేశ్ ప్రజలను విముక్తి చేయటమే నా లక్ష్యం అని మౌలానాభషానీ అన్నారు.

ప్రధానితో బెంగాల్ మంత్రుల చర్చలు

శరణార్థుల సమస్యపై

జనగాన్, మే 16

బంగ్లాదేశ్ నుండి వచ్చిన శరణార్థులకు సహాయ కార్యక్రమాలను గూర్చి ప్రధాన మంత్రితో యిద్దరు పశ్చిమ బెంగాల్ మంత్రులు న్యూఢిల్లీలో చర్చలు జరపనున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, రాష్ట్ర ఆరోగ్యమంత్రి జైనాల్ ఆబేదిన్, పి.డబ్ల్యుడి. మంత్రి సంతోష్ రాయలను న్యూఢిల్లీకి ఆహ్వానించారు.

ప్రతీపాత శక్తుల పట్టును వమ్ము చేసేందుకు ఐక్యత

తమిళనాడు వామపక్ష, ప్రజాతంత్ర పార్టీల నాయకుల పిలుపు

మద్రాసు, మే 16

అభివృద్ధి నిరోధక శక్తుల పట్టును దెబ్బతీసేందుకు వామపక్ష శక్తుల సంఘటితంగావాలని నేడిక్కడ పలువురు నాయకులు పిలుపు యిచ్చారు.

కాంగ్రెస్ సోషలిస్టు ఫోరం ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో వామపక్ష, ప్రజాతంత్రవాదులు పాల్గొన్నారు.

తమిళనాడు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీయం కళ్యాణ సుందరం, రాష్ట్రశాసన మండలి సభ్యులు, పి. యస్. పి. నాయకుడు శ్రీ అరుణాచలస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ తాత్కాలిక కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. రామమూర్తి, రాష్ట్ర సోషలిస్టు ఫోరం అధ్యక్షులు శ్రీ ఎన్నదాసన్‌లు యీ సభలో ప్రసంగించారు.

మధ్యంతర ఎన్నికల సందర్భంగా ఏర్పాటైన ఏడు పార్టీల అభ్యుదయ సంఘటన కొనసాగగలదని వీరు ప్రకటించారు. అభ్యుదయ సంఘటనను దృఢతరం చేసేందుకు ప్రయత్నాలు కొనసాగగలవన్నారు.

సంపత్ ప్రకటన

రాష్ట్ర సిండికేట్‌కు యిటీవల రాజీనామా చేసిన శ్రీ యి. వి. కె సంపత్ ప్రసంగిస్తూ సోషలిస్టు విధానాల, కార్యక్రమాల అమలు చేయటాన్ని నిండికేట్ వ్యతిరేకిస్తున్నదని. అందువలనే తాము పార్టికి రాజీనామా చేశామని అన్నారు.

ఆర్థిక, సామాజిక అసమానతలను ప్రజలు యింకెమాత్రం సహించజాలరని ఆయన అన్నారు.

లారీ ప్రమాదంలో ఒకరు మృతి

విజయవాడ, మే 16

13 వ తేదీ రాత్రి సుమారు 10 గంటలకు అజిత్‌సింగ్‌నగర్ వెళ్ళేదారిలో రైలుగేటు వద్ద జరిగిన లారీ ప్రమాదంలో శ్రీ పూసల సత్యం అనే చిన అప్పలరాజు మరణించాడు.

సూజీవీడు విజయవాడ రోడ్డున హామిడి రాయల లోడ్‌లోవున్న లారీ, అతన్ని పడత్రోసి పైనుండి పోవడంతో, తల పగిలి అక్కడికక్కడే మరణించడం జరిగింది.

నాగిరెడ్డి, ప్రభృతులపై కుట్రకేసు

ప్రాసిక్యూషన్ సాక్షికి న్యాయమూర్తి హెచ్చరిక

హైదరాబాద్, మే 17

శ్రీ నాగిరెడ్డి ప్రభృతులపై కుట్రకేసులో నేడు ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యం చెప్పడానికి మద్రాసునుండి వచ్చిన శ్రీ ఆనంద నటేషన్, క్రాస్ పరీక్ష జరుపుతున్న సందర్భంలో ఉదేకసడి యిష్టాను సారం ప్రవర్తించిన కారణంగా అవిధంగా కోర్టులో ప్రవర్తించకూడదని, అడిగినదానికి సమాధానం యివ్వాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని విచారణ జరుపుతున్న స్పెషల్ అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ కె. వెంకటరమణ హెచ్చరించారు

శ్రీ ఆనంద నటేషన్‌ను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ భీమేశ్వరరెడ్డి పరీక్షించారు. సాక్షి సమాధానం చెబుతూ తాను మద్రాసులో అన్నానగర్‌లోని 443 ఫ్లాట్‌లో నివసిస్తున్న శ్రీ శ్రీనివాసరావు ఇంట్లో వంటవాడిగా పనిచేసేవాడినని, శ్రీనివాసరావు మెటర్ బాక్స్ కంపెనీ జనరల్ మేనేజరుగా పనిచేసేవాడని. అతనికి ఒక స్టాండర్డు కారు ఉందని చెప్పాడు.

12-12-69 న తన యజమాని శ్రీనివాసరావు కుటుంబంతోసహా ఢిల్లీ వెళ్ళాడని. అప్పటికి కొద్దిరోజులముందు వచ్చిన అతని సోదరుడు సి. శంకరరావు వారిని ఆరోజు కారులో తీసుకవెళ్ళి స్టేషన్‌లో వదిలిపెట్టివచ్చాడని సాక్షి తెలియజేశాడు. 18-12-69 ఉదయం 7 గంటల సమయంలో తాను గదులు తుడుస్తుండగా యెవరో పోను చేసి తెలుగులో శంకరరావు వున్నాడా అని అడిగారని. తనకు తెలుగు తెలియదు గనుక ఇంగ్లీషులో అడగమని చెప్పానని, వారు ఇంగ్లీషులో అడిగితే శంకరరావు వున్నాడని తాను చెప్పానని, అప్పుడు శ్రీ శంకరరావు స్నానాలగదిలో వున్నాడని. శంకరరావువచ్చి పోను లో మాట్లాడిన తరువాత ఆ రోజు 8 లేక 9 మంది తమ యింటికి వస్తున్నట్లు, వారు 4, 5 రోజులు తమ యింట్లో ఉంటారని, వారికి వంట చేయమని తనకు చెప్పాడని తెలియజేశాడు శంకరరావు తన యజమాని కారులో బయటికి పోయి ఆ రోజు ఉదయం 10-30 గంటలకు 4, 5 గురిని తీసుకొని యింటికి వచ్చాడని. వారు యింటి మేడమీదకి పోయారని, తరువాత మధ్యాహ్నం 1 గంటకు యింటి క్రింది భాగంలోని భోజనపుగదిలో తానుభోజనం వడ్డించానని సాక్షి తెలిపాడు.

తరువాత మధ్యాహ్నం వారికి టీ కావలె నేమో అడుగమని క్రింది భోజన గదిలోవున్న శ్రీ శంకరరావు తనను కోరగా తాను మేడ మీదకు వెళ్ళానని, అడిగితే టీ తీసుకరమ్మనమని చెప్పారని, తాను టీ తీసుకొని పైకి గదిలో కెడితే అక్కడ చెట్టె అనే అతడు తనను గదిలోకి రావద్దని చెప్పాడని అన్నారు

వచ్చినవా రందరూ రాత్రి భోజనానికి క్రిందికి దిగివచ్చేటపుడు తమవెంట తీసుకవచ్చిన వస్తువులు క్రిందికి తీసుకవచ్చి డ్రాయింగ్ రూంలో పెట్టమని, తాను వారికి భోజనాలుపెట్టి యింటి పనులు చూసిన తరువాత శంకరరావు తనను కారు గారేజులోకి వెళ్ళి పండుకొమ్మని చెప్పాడని. తానుపండుకోవడానికి వెళ్ళానని శంకరరావు తలుపు వేసుకొన్నాడని చెప్పాడు

19 వ తేదీ ఉదయం తెల్లవారుజామున సుమారు 2-30 గంటల సమయంలో గారేజులో పండుకొన్న తన దగ్గరికి పోలీసు అధికారి వచ్చి నిద్ర లేపాడని. ఇంట్లో కొందరు ఆంధ్ర నుంచి వచ్చిన వారు వున్నారని తెలిపానని, పోలీసు అధికారి తనను తనతో రమ్మన్నాడని, అప్పుడు తాను వరండా దగ్గరకు వెళ్ళానని, అప్పుడు ఇంట్లో లైట్లు వెలుగుతుండడం కిటికీ అద్దం నుండి తనకు కనిపించినదని సాక్షి చెప్పారు. తాను తలుపు తట్టగానేలోపలినుంచి ఎవరువారు అని అడిగారని. వెంటనే లైట్లు ఆరిపోయాయని, తరువాత కొంతసేపటికి లోపలినుండి తలుపు తెరిచారని అప్పుడు తాను, పోలీసు అధికారి వారివెంట వచ్చిన ఒక పౌరుడు లోపలికి వెళ్ళామని. పోలీసువద్దనున్న టార్చిలైటు సహాయంతో ఇంటిలో లైట్లు వేశామని, పోలీసు అధికారి అక్కడున్న వారిని అరెస్టు చేశామని తనతో చెప్పారని, అక్కడున్న కాగితాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, వాటిపై తనను సంతకం చేయమన్నారని అన్నారు. తాను సంతకం చేసిన కాగితాలను సాక్షి కోర్టులో గుర్తుపట్టాడు.

ఆ రోజు రాత్రి 7 గంటల సమయంలో శంకరరావు యిద్దరు వ్యక్తులను తీసుకొని కారులో వెళ్ళాడని, తిరిగి వచ్చేటపుడు ఒకరిని వెంటబెట్టుకొచ్చాడని. నిలబిపోయిన వ్యక్తి 'చెట్టి' అని సాక్షి చెప్పారు. సాక్షి కోర్టులో హాజరైన ముద్దాయి శంకరరావును గుర్తుపట్టారు. శ్రీ యుతులు తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, పై. గోపాలరెడ్డి, వజ్రవేలుచెట్టి, నెక్కలపూడి రామారావు, నారాయణస్వామి గార్లను ఆ రోజు తమ యింటికి వచ్చినవారిగా గుర్తుపట్టారు.

ముద్దాయిల తరఫు న్యాయవాది శ్రీ యస్. వి. యల్. నరసింహం జరిపిన క్రాస్ పరీక్షలో సాక్షి సమాధానం చెబుతూ పోలీసులు తమ యజమాని యింటిని ఆ రాత్రి తరువాత రెండు, మూడురోజుల కొకసారి వెదికారని చెప్పాడు

శ్రీ వజ్రవేలుచెట్టి జరిపిన క్రాసువీక్షణలో సాక్షి సమాధానమిస్తూ తాను 19.12.69 ఉదయం 7 గంటలకు వెలిపోను వచ్చినట్లు 20-12-69 న కూడ యింట్లో వున్నట్లు యెగ్మూర్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ముందు చెప్పలేదని అన్నారు.

తరిమెల నాగిరెడ్డి క్రాస్ పరీక్షలో శ్రీ నటేషన్ సమాధానం చెబుతూ పోలీసులు తమ యజమాని యింటికి వచ్చినపుడు యింటిక్రింది భాగంలో ముగ్గురు మాత్రమే నిద్రిస్తున్నారన్న విషయం తనకు తెలియదని మేడమీద వండుకొనివున్న వారిని పోలీసులు నిద్రలేపి క్రిందికి తీసుకు వచ్చినపుడు వారు దినియస్లు, లుంగీలతో మాత్రమే ఉన్నారని తనకు తెలిపాడని చెప్పారు. ఆ రాత్రి వారు తాను నిద్రగా వున్నందున పోలీసు అధికారి బయటి వరండాలోకి వెళ్ళికూర్చోమని చెప్పాడని ప్రాసిక్యూషన్ సాక్షి చెప్పారు.

ఎదురు తిరిగిన ప్రాసిక్యూషన్ సాక్షి

నాగిరెడ్డి కుట్రకేసులో

హైదరాబాద్, మే 17

శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రభృతులపై పెట్టిన కుట్రకేసులో ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యం చెప్పడానికి వచ్చిన నల్లగొండజిల్లా సూర్యాపేట తాలూకా మోహ్ గ్రామవాసి శ్రీ బొడ్డు వెంకటేశ్వర్లు ప్రాసిక్యూషన్‌కు ఎదురు తిరిగారని సాక్షిని విచారించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ భీమేశ్వరరెడ్డి తెలియజేశారు.

స్పెషల్ ప్రాసిక్యూటర్ జరిపిన క్రాస్ పరీక్షలో సాక్షి బొడ్డు వెంకటేశ్వర్లు సమాధానము చెప్పుతూ తను కొత్తగూడెం మేజిస్ట్రేట్ ముందు ప్రమాణము చేసి స్టేట్‌మెంట్ ఇచ్చిన మాట వాస్తవమేనని. అయితే పోలీసులు ఆ విధముగా స్టేట్‌మెంట్ ఇవ్వకపోతే హత్య కేసులో ఇరికిస్తామని, కాల్చిస్తామని నక్సలైట్ కేసులో పెడతామని బెదిరించినందున, భయమువల్ల తన విధముగా స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలియజేశారు

సి. ఐ డి. ఇన్‌స్పెక్టర్ తనకు ఒక స్టేట్‌మెంట్ తయారుచేసి యిచ్చాడని, దాని ప్రకారం కొత్తగూడెం మేజిస్ట్రేట్ ముందు సాక్ష్యము చెప్పానని. తాను ఆ కాగితాన్ని కోర్టులోకూడా దాచుకొని దాని ప్రకారం స్టేట్‌మెంట్ యిచ్చానని సాక్షి వివరించారు. కొత్తగూడెం మేజిస్ట్రేట్‌ముందు తానిచ్చిన స్టేట్‌మెంట్ అబద్ధపు ప్రకటన అని బొడ్డు వెంకటేశ్వర్లు అంగీకరించారు.

ప్రాసిక్యూటర్ జరిపిన క్రాస్‌పరీక్షలో సమాధానమిస్తూ సాక్షి తనకు శ్రీయుతులు చండ్ర పుల్లారెడ్డి, దాసు నరసయ్య; అప్పన్న, పాండురంగారావు తెలియదని చెప్పారు.

కొత్తగూడెం మేజిస్ట్రేట్ ముందు, మార్క్సిస్టుపార్టీ నాయకులు మోటూరి హనుమంతరావు, నరసింహారెడ్డి ఉపన్యసించిన బెజవాడ సభకు హాజరయ్యానని, అక్కడ వెంకట రామయ్య అనే అతను రలసీ జనశక్తి ఆఫీసుకు వెళ్ళమనడము, తాను జనశక్తి ఆఫీసుకువెళ్ళి అక్కడ పెద్ద నాయకులు వచ్చేవరకు ఉండమని కృష్ణమూర్తి చెప్పి, రోజుకు తనకు భోజనానికిగాను అయిదు రూపాయ లిచ్చేవారని తరువాత పాండురంగారావు వెంట తమ వరంగల్ వచ్చానని చెప్పినమాట నిజమేనని సాక్షి తెలియచేశారు.

ముద్దాయిల న్యాయవాది శ్రీ రావి సుబ్బారావు జరిపిన క్రాస్‌పరీక్షలో సాక్షి సమాధానము చెపుతూ ఈ కేసుకు సంబంధించి తన గ్రామ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ తనను స్టేషన్‌కు రమ్మన్నాడని అక్కడ సి. ఐ డి. ఇన్‌స్పెక్టరు కూడా వున్నాడని, అతడు తనను ఖమ్మంకు పోదాము రమ్మనమనిచెప్పి కొత్తగూడెంకు తీసుకుపోయారని అక్కడ సి. ఐ డి. ఇన్‌స్పెక్టరు స్టేట్‌మెంట్ కాగితాన్ని తయారుచేసి దాని ప్రకారం చెప్పమని అడిగాడని, తాను ఆ విధంగా కొత్తగూడెం మేజిస్ట్రేట్ ముందు చెప్పానని సాక్షి తెలిపారు.

స్టేట్‌మెంటు కాగితాన్ని తయారుచేసి తనకు ఇచ్చిన సంగతులు ఎక్కడా చెప్పకూడదని బెదిరించడంవల్ల తన విషయం ఎవరికీ చెప్పలేదని సాక్షి చెప్పారు.

కొత్తగూడెంలో కోర్టుకి వెళ్ళడానికి ముందు కూడా పోలీసులు తనని బెదిరించారని సాక్షి చెప్పారు.

వేణుగోపాలరావు సాక్ష్యం :

శ్రీకాకుళంకు చెందిన ప్రాసిక్యూషన్ సాక్షి వేణుగోపాలరావు కోర్టులో హాజరైన ముద్దాయిలు డి. కృష్ణమూర్తి, వసంతాడ రామలింగాచారిని గుర్తుపట్టారు వారిసంతకాలను చూపెట్టిన 'ఎగ్జిబిట్'ను వారి రాతగా చూపెట్టిన 'ఎగ్జిబిట్'ను సాక్షి గుర్తుపట్టారు.

ముద్దాయిల న్యాయవాది శ్రీ రావి సుబ్బారావు జరిపిన క్రాసువీక్షణలో సమాధానమిస్తూ తాను శ్రీకాకుళంజిల్లా కమిటీ సభ్యుడను కాదని తాలూకా పార్టీ సభ్యుడు మాత్రమేనని చెప్పారు. శ్రీకాకుళంజిల్లా పార్టీలో డి కృష్ణమూర్తి, రామలింగాచారిగాక తేజేశ్వరరావు, తామర గణపతి, మామిడి అప్పలసూరి మొదలగు వారు కూడా సభ్యులన్నారు

శ్రీ తరిమెల నాగిరెడ్డి క్రాస్ పరీక్షలో సాక్షి సమాధానమిస్తూ గత రెండు సంవత్సరాలు తాను గ్రామములో ఒక వి

ఖమ్మం, తదితర పట్టణాల్లో నిరాహారదీక్షకొనసాగింపు

(విశాలాంధ్ర విలేకరి)

ఖమ్మం, మే 16

మే నెల ఒకటవ తేదీనుంచి ఉద్యోగస్తులు రిలే నిరాహారదీక్ష కొనసాగిస్తూనే వున్నారు. ఖమ్మంలో జరుగుతున్న నిరాహారదీక్ష నిరాటంకంగా ప్రతిరోజూ వందలాదిగా ప్రజలు వచ్చి ఉద్యోగుల పోరాటాలకు సానుభూతి తెలుపుతున్నారు. అలాగే జిల్లాలోని మధిర, కొత్తగూడెం, ఇల్లెందు, భద్రాచలం పట్టణాలలో కూడా నిరాహారదీక్షలు కొనసాగుతున్నవి. ఇప్పటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో సమ్మె నూటికి నూరుపాళ్ళు కొనసాగుతున్నదని కార్యాచరణ సమితి ప్రతినిధి వివరించారు. ఖమ్మంలో 17.1 శాతం ఉద్యోగులు హాజరైనట్టుగా కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు యదార్థంకాదని ఆయనఖండించారు.

మంత్రి సిద్ధారెడ్డి మొహంచాటు

ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్‌శాఖ మాత్యులు శ్రీ లింగం సిద్ధారెడ్డి యీనెల 14 వ తేదీన ఖమ్మంవచ్చి యిబ్బందినుండి మహబూబాబాద్ వెళ్ళుటకు అంతకు ముందునుగానే కార్యక్రమం నిర్ణయమైంది. మంత్రి ఇప్పటికి వస్తారని తెలుసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు వారిని కలుసుకొని తమ పరిస్థితులను తెలుపుకొనుటకు సిద్ధమయ్యేసరికి ఇప్పుడు అధికార్లు మంత్రిగారికి ఎదురేగి యీ విషయం చెప్పగానే మంత్రి ఇప్పుడు ఉద్యోగస్తులకు మొకం చూపలేక మరో దారిన వెళ్ళిపోయారు. ఉద్యోగస్తులు ఎదురుచూచి మంత్రి ప్రవర్తనకు అవాక్కై ఏమంచుకుంటూ వెళ్ళిపోయారు.

డాక్టర్ల సంపాదన

ఆస్పత్రి ఉద్యోగస్తుల సమ్మె ఆధారంగా ఖమ్మం ఆస్పత్రికి వెళ్ళిన రోగులకు అత్యవసర మాత్రం మందులు యివ్వకుండా అప్పటున్న డాక్టర్లు రోగులను తమ ఇండ్లకు రప్పించుకొని అక్రమసంపాదనకు పాల్పడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రి పరిస్థితి ఇలా వుండగా అనేకమంది రోగులు ప్రయివేటు ఆస్పత్రులకు వెళ్ళుతున్నారు.

ఇచ్చిన ఉద్యోగం చేయుటకు నిరాకరణ

ఎన్నో సంవత్సరాలుగా ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలో పేరు నమోదు చేసుకొని ఉద్యోగాలకోసం కాళ్ళరిగేట్టుగా తిరిగి విసిగిపోయిన విద్యావంతులకు నేడు వారిని ఉద్యోగాలలో నియమిస్తూ కలెక్టర్ ఆఫీసు నుంచి వారి యింటికే నేరుగా అర్డర్లు వస్తున్నాయి. ఇలాంటి అర్డర్లు వచ్చిన వారంతా సమ్మె చేస్తున్న ఉద్యోగస్తులకు సానుభూతిగా ఎవ్వరూ హాజరుకావడంలేదు. కొంతమంది ఇలాంటి అర్డర్లు వచ్చినవారు మొదట ఏమీ తెలియక ఉద్యోగంలో చేరినప్పటికీ యిది తెలుసుకున్న వెంటనే తమకు ఈ ఉద్యోగం అవసరంలేదనివెళ్ళిపోతున్నారు. మరికొందరు తమకు రాబడిన ఆర్డరును పట్టుకొని ఉద్యోగస్తుల నివాసానికివచ్చి వారికి తమ సానుభూతిని తెలియజేసి వెళ్ళిపోతున్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మెవలన పట్టణ పారిశుద్ధ్యం పూర్తిగా పాడైపోయింది. ఇటీవల కురిసిన రెండు కొద్దిపాటి వర్షాలకు పట్టణం యావత్తూ మురుగుకంపు కొడుతున్నది. అంటురోగాలు ప్రబలే ప్రమాదం వున్నదని ప్రజలు భయపడుతున్నారు.

అవాంఛనీయ పరిణామాలకు ప్రభుత్వానిదేబాధ్యత

ఖమ్మం, మే 16

ప్రభుత్వోద్యోగుల అరెస్టులను ఖండిస్తూ ఎలాంటి అవాంఛనీయ పరిణామాలు సంభవించినా అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సివుంటుందని ఖమ్మం జిల్లా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ తె. గురుమూర్తి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

తిరుపతిలో జరిగిన కాల్పులలో ఇద్దరు ఉద్యోగులు మరణించటం, జె.సి.ఇ కన్వీనర్ శ్రీ కృష్ణారావును అరెస్టు చేయటలాంటి పోలీసుల దురంతాలు సమ్మెలచరిత్రలో చూడలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తిరుపతిలో పోలీసు కాల్పులకు నిరసన

హైదరాబాద్, మే 16

ఈ నెల 14 వ తేదీన తిరుపతిలో పోలీసులు విచక్షణారహితంగా జరిపిన కాల్పులను స్థానిక సెంట్రల్ వర్క్‌షాపు, మైరీ రిపేరింగ్ కార్మికుల ఉద్యోగుల సమావేశం తీవ్రంగా నిరసన తెలియజేసింది. సమ్మె చేస్తున్న ప్రభుత్వోద్యోగుల పట్ల సంయమనం వ్యక్తం చేసింది.

ఆ కాల్పులలో చనిపోయిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం యివ్వాలనీ, కాల్పులపై న్యాయ విచారణ జరపాలనీ డిమాండ్ చేశారు.

దారి దోపిడి

హైదరాబాదు, మే 16

అనంతపురంజిల్లా గుత్తి తాలూకా నాగాపురం గ్రామస్థులు దాలక్ష్య అనే వ్యక్తిపై నలుగురు వ్యక్తులు దూరాయువాలతో దాడి జరిపి దారి దోపిడీ చేశారు.

పోలీసులు కేసు రిజిస్టరు చేసి విచారణ జరుపుతున్నారు.

చోడవరంలో హర్తాళ్

చోడవరం, మే 16

ఉద్యోగుల సమ్మెకు సానుభూతిగా చోడవరంలో ఈ నెల 12 న హర్తాళ్ జయప్రదంగా జరిగింది. అన్ని రకాల షాపులు, హోటళ్ళు, సినిమా హాళ్ళు మూసివేయబడ్డాయి.

సాయంత్రం కాలేజీ జె. సి. ఇ కన్వీనర్ శ్రీ పి. కనకాంజనరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

తిరుపతిలో పోలీసు కాల్పులకు బలైన ఉద్యోగులకు సంతాపం ప్రకటిస్తూ మౌనం పాటించారు.

సభలో శ్రీయుతులు ఎం. సూర్యకాంతం, షేక్ యూనస్, షకీర్ అహ్మద్, ప్రసాదరావు ప్రసంగించారు.

వినుకొండ ఆర్.టి.సి. డిపో ఎస్. ఐ. సి. మొండివైఖరి

వినుకొండ, మే 16

గుంటూరుజిల్లా వినుకొండలో ఈనెల 12 న హర్తాళ్ సందర్భంగా ఆర్. టి. సి. ఉద్యోగులు కూడా సానుభూతిగా సమ్మె చేశారు.

కానీ స్థానిక డిపో ఎస్ ఐ సి. మొండిగా ఇన్సుసు బయటికి తీయించిన ఫలితంగా ఎవరో రాయి విసిరినందున కారు అద్దం పగిలి అస్తి నష్టం జరిగింది. ఆ నెపంతో 11 మంది ఉద్యోగులను అరెస్టుచేయటాన్ని చాలు అత్యవసరం చేరిన పలువర్గాల ప్రజలు గర్హిం (వి. వి.)

కొత్త బిరువా



కేంద్రమంత్రివర్గ విస్తరణ — వార్త.

— By Agreement with Sankar's Weekly

ఎన్నికల కమిషన్‌ను తిట్టి ప్రయోజనంలేదు

—సంజీవరెడ్డి

ముస్సినగర్, మే 16

ఎన్నికలలో తమపార్టీ హోరాహోరీ ఫలితాలకు ఎన్నికల కమిషన్‌ను ప్రధాని శ్రీమతిగాంధిని నిందించి ఆలోపించి ప్రయోజనంలేదని ఓటమిని అంగీకరించటంమంచిదని సిండికేట్ నాయకులు శ్రీ సంజీవరెడ్డి ఇక్కడ అన్నారు.

నేపాల్‌లో బంగ్లాదేశ్ సహాయ సమితి

బాట్మండ్, మే 16

బంగ్లాదేశ్ పోరాట స్థితియాన్ని గూర్చి ప్రజలకు వివరించడానికి నేపాల్‌లో 9 మంది సభ్యులతో బంగ్లాదేశ్ సహాయ సమితిని ఏర్పాటు చేశారు.

ఈ సమితిలో మేధావులు, యువకులు, విద్యార్థులు, పాత్రికేయులు ఉన్నారు.

ఎలా వాయాలి?

(4 వ పేజీ తరువాయి)

అందరూ పేయటం అతివాద ప్రజాతంత్ర సత్యతను నిర్మించుటలో ప్రజా కార్యక్రమాన్ని తక్కువ అందరూ పేయటం ప్రాణాంతకమైన పొరపాటు అవుతుందనే అత్యంత వాస్తవ విషయాన్ని పార్టీ సభ్యులు, ప్రజల ముందుంచాలి. మనపార్టీ కార్యక్రమాన్ని సోషలిజాన్ని గురించి, మన సిద్ధాంతాల గురించి, నిరంతరం ప్రచారాన్ని సాగించాలి.

రాబోయే కాలంలో కమ్యూనిస్టుపార్టీ తన చరిత్రాత్మక కర్తవ్యాన్ని నెరవేర్చాలంటే మనలోవున్న బయటపడిన తీవ్రమైన సిద్ధాంత నిర్మాణ బలహీనతలను అధిగమించటానికి మన పత్రికలు తీవ్రమైన కృషి చేయాలి రాబోయే కాలంలో ఒక కీలకమైన కర్తవ్యం పార్టీ సిద్ధాంత రీత్యా. నిర్మాణ రీత్యా, మార్క్సిస్టు, లెనినిస్టు సిద్ధాంతంపై కార్మికవర్గ అంతర్జాతీయ తత్వంతో గట్టి పరచటంలో మన పత్రికలు ప్రముఖ పాత్ర వహించాలి.

తదనంతరం జెకోస్లావేకియా రాజధాని అయిన ప్రాగ్ నగరాన్ని నాజీ మూకల విధ్వంసకాండనుండి కాపాడే నిమిత్తం ఇతర సైనిక దళాలతోపాటు యీ టాంకు దళం కూడా ప్రాగ్ నగరం బయలుదేరింది.

ఆ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో వున్న "మెర్నిక్" పట్టణాన్ని నాజీల నుండి విముక్తి చేసింది. దానితో యీ దళం యొక్క యుద్ధతర్యలు ముగిశాయి.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో యీ టాంకు దళం శత్రువులకు చెందిన 5,520 టాంకులను లేక సాయుధశకటాలను, 5,218 పిరంగులను, 1,116 మోర్టారులను, 21,642 మిలటరీ ట్రక్కులను నాశనం చేయడమో లేక పట్టుకొనడమో జరిగింది. అదే విధంగా 55 వేల సైనికులను తరవడమో లేక బందీలుగా పట్టుకోవడమో జరిగింది.

ఈ డివిజన్‌కు చెందిన 31 మంది సైనిక యోధులకు "సోవియట్ వీర" బిరుదులు బహూకరించబడ్డాయి. అంతేగాక దేశభక్తి మహాయుద్ధ కాలంలో 20 వేలపతకాలు సైనికులకు, సైనిక నాయకులకు బహూకరించబడ్డాయి. మహత్తర విజయాలను సాధించినందులకు సోవియట్ సైనిక కేంద్ర నాయకత్వం 18 సార్లు ఈ డివిజన్‌కు అభినందనలు తెలిపింది.

టాంకుదళం యుద్ధ రంగంలో చూపిన ప్రతాపాన్ని, ఆ దళానికి సైనికంగాను, రాజకీయంగాను వున్న ఉన్నత ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ, సుప్రీం సోవియట్ అధ్యక్షవర్గం, సోవియట్ దేశమంత్రి వర్గం ఆ దళానికి "సంస్మరణపతాకం"ను బహూకరించి గౌరవించాయి. పై కారణాలను గణనలోకి తీసుకొనే ఆ దళానికి లెనిన్ శతజయంత్యుత్సవ సందర్భంలో లెనిన్ సర్టిఫికేట్ బహూకరించబడింది.

మా సందర్శన జ్ఞాపకార్థంగా సైనికులు మాకు దోపీలను, కమాండర్ డివిజన్ పతకాలను డివిజన్‌కు చెందిన యంగ్ పయనీర్లు ఎర్రటి రంగు రుమాళ్ళను మాకు బహూకరించారు. చారిత్రాత్మకమైన టాంకు దళ సైనికుల స్నేహమాధురి మాకు జీవితాంతం మరచిపోలేనిది.

సోవియట్ సైన్యంలో విఖ్యాతి చెందిన రక్షకదళాలు ఎన్నో వున్నాయి వాటిలో కాన్‌చ్యేమిరోవ్‌స్కయే టాంకు దళం ఒకటి.

నాజీసైన్యాలను ముప్పతిప్పలు పెట్టిన

కాన్‌చ్యేమిరోవ్‌స్కయే టాంకురక్షకదళం



టాంకు దళంతో శ్రీ రాజేశ్వరరావు తదితరులు

"మాకు ఇతరుల భూభాగాలు అవసరంలేదు. సోషలిస్టు శిబిరాన్ని, సోవియట్ భూమిని ఎరిక్షించుకోడానికి సోవియట్ సైన్యం బలోపేతంగా రూపొందించబడింది గాని, ఇతరులమీద దాడి చేయడానికి మాత్రం కాదు. దురాక్రమణదారులను శిక్షించడానికి మా సైన్యం సర్వ సన్నద్ధంగా వుంది. అంతేగాక మా మాతృదేశ సరిహద్దులను ఉల్లంఘించడానికి ఎవరైనా సాహసిస్తే అట్టి వారిని వారి దేశంలోనే ఎదుర్కొటానికి కూడా సోవియట్ సైన్యం సిద్ధంగా వుంది" అని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 24 వ మహాసభలో అదేశ రక్షణ శాఖామంత్రి ఎ. ఎ. గ్రెచ్కో ప్రసంగిస్తూ సోవియట్ దేశ శత్రువులను హెచ్చరించారు.

ఇది వాగాడంబరం మాత్రం కాదు. నేను సోవియట్ సైన్యంను గూర్చి అధ్యయనం చేసిన విషయాలు. సోవియట్ సైన్యాన్ని దర్శించిన విషయాలు. సామ్రాజ్యవాద కుట్రదారులకు మార్షల్ గ్రెచ్కో చేసిన హెచ్చరికను ఇలా పర్యవసిస్తున్నాయి. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభకు హాజరైన భారత ప్రతినిధివర్గం విఖ్యాత "కాన్‌చ్యేమిరోవ్‌స్కయే" టాంకు దళాన్ని సందర్శించింది. ఈ సందర్భంలో చిరస్మరణీయమైన కొన్ని స్మృతులను తెలియపర్చుతాను.

ఈ టాంకుదళం కమాండరు పేరు 'పిచోర్స్కీ'. ఆయనమంచిఇలాలి, సోవియట్ పార్టీ మహాసభకు ప్రతినిధిగాహాజరయ్యారు. భారత ప్రతినిధివర్గ సభ్యులు, మరికొన్ని సోదర పార్టీల ప్రతినిధులు కలసి 1971 ఏప్రిల్ 4న టాంకు దళాన్ని సందర్శించాము. దళానికి సంబంధించిన వారు మాకు శక్తికి సదుపాయాలను సమకూర్చారు. ఈ దళం అనేక చరిత్ర కార్యాలు జరిపింది. వాటికి సంబంధించిన చిహ్నాలు మ్యూజియంలో భద్రపరచబడ్డాయి వాటిని, మరియు గ్రంథాలయంలోని, సిద్ధాంత రాజకీయ చరిత్రగ్రంథాలు మాకు చూపించబడ్డాయి. అంతేగాక టాంకు దళం జరిపిన విన్యాసాలను కూడా మేము తిలకించాము.

ఈ కార్యక్రమం పూర్తిఅయిన తరువాత అవిట శిక్షణపొందుతున్న యువకులతో అల్పాహారవిందు జరిగింది. ఈ విందు సందర్భంలో ఆ యువకుల రాజకీయ పరిజ్ఞానాన్ని పరీక్షించే అవకాశం మాకు కలిగింది మేము ప్రపంచ రాజకీయాలను గూర్చి చర్చించాము ఈ సందర్భంలో యువసైనికులు ఇటీవల భారతదేశంలో నిర్వహింపబడ్డ ఎన్నికలనుగూర్చి, భారత రాజకీయపార్టీలను గూర్చి పెక్కు ప్రశ్నలు వేశారు. ఈ ప్రశ్నలు మమ్మలను ఆశ్చర్యంలో ముంచివేశాయి.

ప్రపంచ వ్యాప్తంగా అనుదినం జరిగే రాజకీయ సంఘటనలను గూర్చి వారికి పూర్తి పరిజ్ఞానం వుందని మాకు బోధపడింది. అదే విధంగా వారికి మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంత పరిజ్ఞానంకూడా పూర్తిగావుంది. సోవియట్ దేశ సైనిక శిక్షణలో రాజకీయ సిద్ధాంత బోధన ఒక భాగంగావుంది. ప్రతి సోవియట్ సైనిక విభాగంలోనూ రాజకీయ సిద్ధాంత బోధన గరపడానికి ఒక ప్రత్యేక శాఖ వుంది.

అల్పాహారవిందు ముగిసిన తరువాత ఆడిటోరియంలో సభ జరిగింది. ఆ సభకు సైనికులు, సైనికాధికారులు హాజరయ్యారు.

శ్రీ

సి. రాజేశ్వరరావు

(ప్రధాన కార్యదర్శి

(భారత కమ్యూనిస్టుపార్టీ)

ఆ సభలో సోదరపార్టీ ప్రతినిధుల నాయకులు మన పార్టీ ప్రతినిధివర్గం తరపున నేనూ, సోవియట్ సైనికులు, ప్రజలుమనసారిరక్షణ కోసం చేసిన త్యాగాలను ఉగ్గడిస్తూ ఉపన్యసించాము. ఉపన్యాసాలు ముగిసిన తరువాత సైనికదళానికి చెందిన కళాకారులు కావ్యంగా పాటలు పాడి, జానపద నృత్యాలు, గరడీ సాములు చేసి మమ్మలను ఆనందింపజేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలు ముగిసిన తరువాత సైనికాధికారులతో కలసి రాత్రి భోజనం చేశాము. అటుతరువాత మాకు హృదయపూర్వకమైన వీడ్కోలు యివ్వబడింది. ఆనాటి మధుర స్మృతులు మా హృదయాల్లో నిత్య మాతనంగా నిలచి వుంటాయి.

టాంకు దళం వీరోచితగాథ

రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఈ టాంకు దళం జరిపిన వీరోచిత కార్యాలను గూర్చి తెలియపర్చుతాను. ఈ దళం సోవియట్ ప్రభుత్వంయొక్క, కమ్యూనిస్టుపార్టీ యొక్క గౌరవాన్ని చూరగొంది.

ఈ టాంకు దళం 1942 జూన్ 26 న నిర్మింపబడింది మొట్టమొదటిసారిగా జర్మన్ సైన్యాలకు వ్యతిరేకంగా వొరొనేజ్ పట్టణం వద్ద రెండురోజులపాటు పోరాటం జరిపింది. అదే సంవత్సరం డిశంబరులో స్టాలిన్ గ్రాడ్ వద్ద శత్రు సైన్యాలకు వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మకమైన పోరాటంలో పాల్గొంది. ఈ పోరాటంలోనే జర్మన్ సైన్యాలు చిత్తుగా ఓడింపబడ్డాయి, దానితో దేశభక్తి మహాయుద్ధంలో నూతనదశ ప్రారంభమయింది.

స్టాలిన్‌గ్రాడ్‌వద్ద చిత్తుగా ఓడిపోయిన జర్మన్ సైన్యాలు వెనుదిరిగి పారిపోవడం ప్రారంభించాయి, ఈ దళలో అనేకకేంద్రాల్లో జరిగిన యుద్ధాల్లో ఈ టాంకుదళం పాల్గొని అపూర్వ విజయాలను సాధించింది. 'కాంపెమిర్చా' పట్టణంవద్ద జరిగిన చారిత్రాత్మకమైన యుద్ధంలో పాల్గొని 1942 డిశంబరులో ఘనవిజయాన్ని సాధించింది, దానితో ఈ టాంకు డివిజన్‌కు 'రక్షణ డివిజన్'గా కీర్తి వచ్చింది.

అటు తరువాత కుర్స్క్‌బుల్జీ వద్ద జరిగిన యుద్ధంలో పాల్గొని ఉక్రైన్ రివల్లిక్ విముక్తికి జరిగిన పోరాటంలో మహోజ్వలమైనపాత్రను నిర్వహించింది. యుద్ధరంగంలో వీరోచితమైన పాత్రను నిర్వహించినందులకు ఈ టాంకు డివిజన్‌కు 1944 జూన్ 5 న "ఆర్డర్ ఆఫ్‌రెడ్ బేనర్" బహూకరింపబడింది.

ల్వోవ్ నగర విముక్తి జరిగిన తరువాత ఈ దళం పోలెండులో ప్రవేశించి 1945 ఫిబ్రవరిలో క్రోకో నగరాన్ని విముక్తి చేసింది. ఈ సాహసకృత్యాన్ని జరిపినందులకు 'ఆర్డర్ ఆఫ్ లెనిన్' బహూమతి ఈ దళానికి బహూకరింపబడింది.

విఖ్యాతిచెందిన ఈ దళం మే 8 వ తేదీన తూర్పు జర్మనీలోని డ్రెస్డెన్ నగరాన్ని నాజీ మూకల నుండి విముక్తి చేసింది. అటు తరువాత ఈ దళం సోవియట్ ప్రభుత్వంయొక్క, కమ్యూనిస్టుపార్టీ యొక్క గౌరవాన్ని చూరగొంది.

ఈ దళం సోవియట్ సైన్యంలో అత్యధిక శక్తిగలదిగా గుర్తింపబడింది. ఈ దళం సోవియట్ సైన్యంలో అత్యధిక శక్తిగలదిగా గుర్తింపబడింది. ఈ దళం సోవియట్ సైన్యంలో అత్యధిక శక్తిగలదిగా గుర్తింపబడింది.

రాజ్యాంగం సవరణకు పార్లమెంటుకు అధికారం

సోషలిస్టు ఫోరం విజ్ఞప్తి

మద్రాసు, మే 16

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులను తొలగించు సవరించడానికి పార్లమెంటుకు అధికారం వుండాలని కాంగ్రెస్ సోషలిస్టు ఫోరమ్ నేడిచ్చిన డిమాండ్ చేసింది

నిన్న ఇప్పుడు ప్రారంభమైన కాంగ్రెస్ సోషలిస్టుఫోరమ్ సదస్సుకు కేంద్ర ప్రణాళికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు.

వచ్చే పార్లమెంటు సమావేశంలో రాజ్యాంగ సవరణబిల్లును ప్రవేశపెట్టవలసిందిగా సమావేశంలో పెక్కుమంది వక్తలు ప్రధానికి డిమాండ్ చేశారు.

లాటరీలు జూదం మన సంస్కృతిని ప్రేరేపిస్తాయి కాబట్టి వాటిని వెంటనే రద్దుచేయవలసిందిగా కోరుతూ కేంద్రం అన్ని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేయాలని సోషలిస్టుఫోరం సదస్సు డిమాండ్ చేసింది.

వచ్చే శాసనసభ సమావేశంలోనే గ్రామిణ ప్రాంత ఆస్తులపై పరిమితివిధించే బిల్లును ప్రవేశపెట్ట వలసిందిగా నదిస్సు తమిళనాడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

డి. యం. కె. పార్టీ సోషలిస్టుపార్టీ కాదని. అది కేవలం ప్రజాతంత్రపార్టీయేనని ఆ సదస్సు ఏకగ్రీవంగా అభిప్రాయపడింది.

రాష్ట్రంలోని చిట్‌ఫండ్ కంపెనీలన్నింటినీ తమిళనాడు ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని కూడా సోషలిస్టు ఫోరం సదస్సు డిమాండ్ చేసింది.

పాక్ సైనిక నియంతృత్వాన్ని వీరోచితంగా ప్రతిఘటిస్తున్న బంగ్లాదేశ్ విముక్తి యోధులను అభినందిస్తూ సదస్సు ఒక తీర్మానాన్ని ఆమోదించాడు.

రోదసీ పరిశోధనాగారాల్లో శాస్త్రజ్ఞులకు మహదవకాశం

సోయుజ్-10 గగన సంచార కార్యక్రమంలో 'సాల్యూట్' నౌకతోకలిసి ఉమ్మడి పరిశోధనలు జరపడం ఒక భాగం - అని వ్లాదిమిర్ దెనిలోవ్, విక్టర్ అలిమోవ్‌లు తమ వ్యాసంలో పేర్కొన్నారు. ఏప్రిల్ 19 న ప్రయోగించినకక్ష్యావేదిక 'సాల్యూట్' బహుళ ప్రయోజనకరం. అనేకానేక శాస్త్రసాంకేతిక పరిశోధనలూ అన్వేషణలూ కోసం దానిలో ఎన్నో పరికరాలు వున్నాయి. వివిధ స్ట్రక్చరల్ మూల పదార్థాలను విస్లేషించగల అతిసున్నితమైన సాధనాలు దానిలో వున్నాయి.

సోవియట్ అంతరిక్ష శాస్త్రంయొక్క క్రమ పరిణామం దీర్ఘకాలిక కక్ష్యావేదికల సృష్టిని అత్యవసరం చేసింది చూసవులను అంతరిక్షంలోకి ఇంకా దూరం చొచ్చుకు పోవాలంటే అవి చాల అవసరమని శాస్త్రజ్ఞుల అభిప్రాయం. భూమి కక్ష్యలో శాశ్వతమైన వేదికలను నిర్మించే బాధ్యతను మెట్టుమెట్టుగా పరిష్కరించుకొంటూవచ్చి సోవియట్ శాస్త్రవేత్తలూ, ఇంజనీర్లూ యీ విషయంలో బాగా ముందుకు పోయేరు.

ఆ గగన సంచారాలవలన శాస్త్రులకు కలగగల మేలును గురించి వ్యాసకర్తలు పేర్కొంటూ భూకక్ష్యలోంచి సాగించే శాస్త్రపరిశోధనల వలన జ్యోతిర్విజ్ఞానమూ, జ్యోతిర్భౌతిక శాస్త్రమూ, భూభౌతికశాస్త్రమూ భూగర్భ విజ్ఞానమూ, భూగోళ శాస్త్రమూ, వాతావరణ శాస్త్రమూ, జీవశాస్త్రమూ, వైద్య శాస్త్రమూ ఎంతో అభివృద్ధిపొందగలుగుతాయి

కక్ష్యా వేదికలలో అమర్చిన శాస్త్ర పరికరాల సాయంతో సౌరమండల పరిణామాలను నిరంతరం పరిశీలిస్తూ శాస్త్రవేత్తలు దానిలో వచ్చే 'ప్రజ్వలనములను' గురించి ముందే

కమాండర్ పతలోవ్

సూచించగలరు సౌరమండల పరిణామాలు పెరుగుదలను తెలుపగలరు. మానవ చోదిత గగన నౌకల క్షేమానికి ఆ సమాచారం తోడ్పడుతుంది

మూలకారణాలూ, కాస్మిక్ కిరణ భౌతిక విజ్ఞాన రంగాలలో అనేకానేక తరహాల పరిశోధనలు జరపడానికి శాస్త్రీయ కక్ష్యావేదికలు గగనంలో భౌతిక విజ్ఞాన పరిశోధనాగారాలు మాదిరిగా పని చేస్తాయి.

ప్రాథమిక కాస్మిక్ కిరణాలను వాని నిసర్గ స్థితిలో అధ్యయనం చేసేందుకూ, వాటిలోని అత్యధిక శక్తినుపయోగించి నూతన అణువిచలనములనూ, నూతన మూల కణాలనూ కనుగొనేందుకూ ఆ వేదికలు ఉపయోగపడతాయి. పదార్థపు రూపాణం గురించిన ఆధునిక సిద్ధాంతాలకు అటువంటి మూలకణాల అన్వేషణ ఫలితాలు చాలా సహాయకారకం.

భూ సమీప అంతరిక్ష భౌతిక శాస్త్రంలో పరిశోధనలను బాగా విస్తరింప చేయడానికి కక్ష్యలోని శాస్త్రీయ పరిశోధనాగారాలు తోడ్పడతాయి. భూమి యొక్క అయస్కాంత మండలం, రేడియేషన్ పరిపేష్టనం, సౌర ప్రభంజనం, తదితర భౌతిక విషయాలు గురించి నిత్యం పరిశోధన జరుగుతుంది.

కక్ష్యా వేదికల సాయంతో మన గోళంలోని ప్రకృతి వనరుల పరిశీలన జరుగుతుంది.

భూమి ఉపరితలంలోని వేర్వేరు ప్రదేశాల వర్ణ పటలాన్ని వైద్యుతిక అయస్కాంత రేడియేషన్ల అల్ట్రావయొలెట్, దృశ్యమాన, ఇన్ఫ్రారెడ్, మైక్రోతరంగ అవధులలో అతి సూక్ష్మవిపేదన జరపడంవలన ఎంతో సమాచారం లభిస్తుంది. ఖనిజ నిధులను పరిశోధించడానికి భూసార స్వభావాన్ని, అడవులను, హిమకవచాన్ని, సముద్ర ప్రవాహాలను పరిశోధించటానికి అది చాలా ఉపయోగకరం.

వాతావరణం పై భాగాన్ని, వాతావరణం పరిస్థితిని పరిశోధించటానికి కక్ష్య వేదికలు చాలా వుపయోగకరం. వాతావరణ మార్పులను సూచించడం. అడవులో పెట్టు పోవడం సమస్యను పరిష్కరించడానికి కాస్మిక్ వాతావరణ శాస్త్ర ప్రగతి ఎంతో సాయపడుతుంది.

కక్ష్య వేదికమీదవుండే భారరాహిత్యం, శాస్త్రీయ వాయుపీడన రాహిత్య మూ అనేకానేక శాస్త్ర సాంకేతిక పరిశోధనలూ ప్రక్రియలూ సాగించడానికి అనుకూల వాతావరణాన్ని యిస్తాయి. అంతరిక్ష నౌకలలో వుండే అనేక యూనిట్లను, సాధనములను, ప్రక్రియలను పరిశోధించడానికి సర్దుబాటు చేయడానికి విశ్వజనీన కేంద్రాలుగా కక్ష్యవేదికలు ఉపయోగపడతాయి అనేక పదార్థాలను, భాగాలను భూమిమీద తయారు చేయడం చాల కష్టం. అనుభవమే అనాలి. వానిని ఆ వేదికలలో నిర్మింపవచ్చు.

నజీవపాలు శరీరాల మీద భారరాహిత్యంయొక్క ప్రభావాన్ని, మానవ చోదిత కక్ష్యవేదికలూ, నౌకలలో అంతరిక్ష ప్రయాణం చేసేటప్పటి ఆ సాధారణ పరిస్థితులకు అని సర్దుకొనే విధానాన్నీ అధ్యయనంచేయడం సాధ్యం అవుతుంది. "కక్ష్య వేదికలూ' చోదిత నౌకలూ సాయంతో భవిష్యత్తులో శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలలో సాధింపగల వానినన్నింటినీ పేర్కొనడం సాధ్యంకాదు" అని ఆ వ్యాసంలోతెలిపారు. వానికిగల అవకాశాలన్నింటినీ తుదకు తప్పకుండా చెప్పడం సాధ్యంకాదని పేరే చెప్పనక్కరలేదు.

రేడియో

బుధవారం మే 19

శక 1893 ★ వైశాఖ 29

విజయవాడ

357.1 మీ. [840 కిలోసై.]

ఉదయం : 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని-నామావళి, బెంగాలీ భక్తిగీతం; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా: 7.15 టి. దక్షిణామూర్తి; క్లారినెట్; 7.45 హిందీ పాఠము; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 హై. వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 11.45 చిత్ర తరంగిణి; 12.00 అమీర్‌ఖాన్; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం; 1.30 అం. వా: 1.40 వనిత వంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 టి. దక్షిణామూర్తి; క్లారినెట్; 2.30ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 మంచిరాజు సత్యనారాయణమూర్తి:: 5.55 స్థానిక(ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతం; 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం; 6.30 జానపదగేయాలు; 6.45 వెలుగుబాట; 7.00 తె. వా: 7.15 వంట కిటుకులు; 7.45 చెరవకురా - నాటిక హై. రిలే; 8.15 యువభారతి; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 స్వాతంత్ర్యోద్యమములో ముస్లిముల పాత్ర-మౌలానా ఆజాద్ కలాం ఆజాద్ (ప్రసంగం; 9.30 జాతీయ కార్యక్రమము; ఢి. రిలే; 9.45 లలిత సంగీతం; 10.00 మంచిరాజు సత్యనారాయణమూర్తి; 10.30 అం, వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. [740 కిలో సై]

ఉదయం : 6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని; 6.40 సూక్తిముక్తావళి; 7.00 తె. వా: 7.15 చిత్రసీమ; 7.30 ఎస్. ఎస్. బాలముకుంద్; 8.00 హిం. వా: 8.15 అం. వా. 8.30 నోరి శ్రీనివాసశర్మ - వయొలిన్; 9 -00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం : 12.05 చిత్రసీమ; 12.20 హిందీ పాఠము; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం శ్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 వి. రిలే; 5.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా. 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా: 6.25 వ్యవసాయదారులకు; 6.30 గ్రామసీమలు; 7.00 తె. వా: 7.15 నేను నా భవిష్యత్తు - గోష్ఠ

విశాలాంధ్ర

1971 మే 18 మంగళవారం

తెలంగాణా అభివృద్ధి

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలమధ్య ప్రణాళిక పెట్టుబడుల నిమిత్తం ప్రథమంగా జనాభాను ప్రాతిపదికగా తీసుకున్నారు. 1971 జనాభా లెక్కల ఆధారంగా 1971-72 వార్షిక ప్రణాళిక పెట్టుబడిలో 36 శాతం అంటే రు. 34 కోట్లకుపైన తెలంగాణా ప్రాంతానికి కేటాయించబడింది.

దీనికి తోడు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికిగాను ప్రణాళికలో కేటాయించిన రు. 10 కోట్లలో సగం తెలంగాణా ప్రాంతానికే కేటాయించబడింది. తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించబడిన 8 జిల్లాల్లో ఈ రు. 5 కోట్లు వెచ్చిస్తారు. మిగతా ఐదు కోట్ల రూపాయలు రాయలసీమలోని నాలుగు జిల్లాల్లోను, కోస్తాలోని శ్రీకాకుళం, విశాఖజిల్లాల్లోను ఖర్చు పెడతారు.

కేంద్ర మంత్రివర్గ ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, తెలంగాణా ప్రాంతీయ కమిటీ అధ్యక్షుడు పాల్గొన్న ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు.

తెలంగాణా వెనుకబాటుతనాన్ని రూపుమాపి, సమతూక అభివృద్ధిని సాధించే దిశలో తీసుకున్న ఈ నిర్ణయం ఆహ్వానించదగింది. ప్రణాళిక పెట్టుబడుల కేటాయింపులు ఒక శాస్త్రీయ ప్రాతిపదికను ఎంచుకోవడం సముచితంగావుంది.

తెలంగాణానిమిత్తంలో ఇమిడివున్న మరోఅంశం సర్వీసుల వ్యవహారం. రెండు ప్రాంతాల విలీనీకరణనాటి నుంచీ ఈ సమస్య పేరుకొనివుంది. సర్వీసుల ప్రాంతీయకరణ, ముల్కీ నిబంధనలపై హైకోర్టు తీర్పు అంశాలను కేంద్ర ప్రభుత్వ న్యాయశాఖాధికారులు ప్రస్తుతం పరిశీలిస్తున్నట్లు వార్త.

సర్వీసుల ప్రాంతీయకరణ విషయమై కేంద్రం కొన్ని ప్రతిపాదనలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం మరికొన్ని ప్రతిపాదనలు చేసింది. ఏ స్థాయి వరకు ప్రాంతీయకరణ చేయాలన్నది ప్రధాన పరిశీలనాంశంగా వుంది.

ఈ విషయమై త్వరగా ఒక నిర్ణయానికి వచ్చి అమలుకు, పూనుకోవాలి.

హైకోర్టు తీర్పు కనుగుణంగా ముల్కీ నిబంధనలు అమలు జరపాలి

తెలంగాణా ప్రాంతాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి గావించడమే వేర్పాటు వాదాన్ని త్రిప్పికొట్టేందుకు హామీ కాబట్టి ప్రణాళిక కేటాయింపులు సద్వినియోగమయేట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి ప్రాంతీయ కమిటి శ్రద్ధతీసుకోవాలి.

అంతేకాదు ఆ ప్రాంత అభివృద్ధి కార్యక్రమాలను, బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించే చట్టబద్ధ అధికారాలను ప్రాంతీయ కమిటీకి అప్పగించాలి.

ప్రాంతీయ కమిటీకి ఇప్పటివరకూ కేవలం సలహాలిచ్చే అధికారం మాత్రమేవుంది.

ఈ చర్యలద్వారా తెలంగాణా ప్రాంత ప్రజానీకంలో, ఉద్యోగుల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించవచ్చు. ఆంధ్రప్రదేశ్ పరిధిలోనే తెలంగాణా సమస్యా పరిష్కారానికి ఈ చర్యలు దోహదకారి అవుతాయి.

ఎలాంటి పరతుల్లేకుండా గిరిజనులకు అప్పులివ్వాలి

అసిఫాబాద్ తాలూకా రొంపెల్లిలో కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘ కార్యకర్తల సమావేశ తీర్మానం

అసిఫాబాద్, మే 16

గిరిజన కార్పొరేషన్‌నుండి ఎలాంటి షరతులు లేకుండా అప్పులివ్వాలని కోరుతూ అదిలాబాద్‌జిల్లా అసిఫాబాద్ తాలూకా రొంపెల్లి గ్రామంలో జరిగిన కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం ఈ నెల 5 వ తేదీన శ్రీ బాబూరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మంగి, గుండాల, గుడిపెల్లి, గంగాపురం తదితర గ్రామాలనుండి 60 మంది సభ్యులు హాజరయ్యారు.

సమావేశంలో అదిలాబాదు జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె. నర్సయ్యమాట్లాడుతూ గిరిజన కార్పొరేషన్ మార్కెటింగ్ సొసైటీలో 2 వేల దరఖాస్తులు యిచ్చి సభ్యులయ్యాము. కానీ యిప్పటికి సుమారు 6 వందలమందికి మాత్రమే అప్పులు దొరికాయి. అంటే రు. 2 లక్షలే అన్నారు. 1 లక్ష మాత్రమే అర్హులు నట్లు తెలుస్తున్నదన్నారు.

బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ పై నికలు జరుపుతున్న అమానుష దుర్మార్గం అంతిస్తూ, ఆ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం వెంటనే గుర్తించాలని కోరుతూ సమావేశంలో ఒక తీర్మానం చేశారు.

ప్రభుత్వోద్యోగులు కొనసాగిస్తున్న సమ్మెను అణచివేస్తూ వారి కోర్కెలు వెంటనే పరిష్కరించాలని ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

గిరిజన కార్పొరేషన్ సొసైటీనుండి పట్టాభూములున్న గిరిజనులకు మాత్రమే అప్పులిస్తున్నారు కానీ గిరిజన వ్యవసాయ కార్మికులకు, కౌలు దార్లకు పట్టా భూములు లేనివారికి అప్పులివ్వనందున వంకలుపోయి, అప్పులు దొరకక అనేక యిబ్బందులకు గురవుతున్నారు. కనుక ఎలాంటి షరతులు లేకుండా గిరిజన కార్పొరేషన్‌నుండి అప్పులివ్వాలని కోరుతూ తీర్మానం చేశారు. ఈ జిల్లా కడుపు ప్రాంతంగా ప్రకటించి కడుపు పనులు ప్రారంభించాలని, గిరిజన ప్రాంతాలలో గంజి కేంద్రాలు పెట్టాలని కోరారు.

కుమిరి అక్కడ రాష్ట్ర మంతటా ఒక దరఖాస్తు నిర్ణయించి సరసమైన రేట్లకు తునికి ఆకు కొనేటు చేయాలని, గిన్నెదరం గ్రామంలోని పెదిమడ ప్రాథమికోన్నత పాఠశాలను వెంటనే నిర్మించాలని ఐటిడిఎ అక్రమణ పోరాటం సందర్భంగా అక్రమించిన కుటుంబాలకు వెంటనే పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు.

సింహళంలో ఉగ్రవాదుల నిర్మూలన

సింహళం, మే 16

సింహళ దక్షిణ మండలంలో ఉగ్రవాదులకు అతి ఇష్టమైన గాలెకిల్లాలో ప్రభుత్వ భద్రతాదళాలు, ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించినట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

ఒక గ్రామం నుండి అడవులలోకి పారిపోతున్న ఉగ్రవాదులను స్థానిక గ్రామీణులు సాయంతో పట్టుకున్నట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

హౌరా జైల్లో ఘర్షణ

అయిదుగురికి గాయలు

కలకత్తా, మే 16

హౌరా జైల్లో నక్సలైట్లను వార్డెన్లకు పట్టణాలలో అయిదుగురు ఉగ్రవాదులు గాయపర్చారు. వారిని అస్పత్రిలో చేర్చటం జరిగిందని అధికారి చెప్పారు.

పార్టీ పత్రికలు -2

మన పార్టీ పత్రికలలో ఎలా వ్రాయాలి?

శ్రీ గుజ్జుల ఎల్లమందారెడ్డి

మన పత్రికలలో ఎలా వ్రాయాలి? క్లిష్టమైన సమస్య. సమాజంలో దోపిడి వర్గాలు, దోపిడి చేయబడే వర్గాలు వున్నాయి. పత్రికలు కూడా ప్రధానంగా వర్గప్రయోజనాల కోసం ఏమి చేస్తాయనేది వాస్తవ విషయం సామ్యవాదులు, వారి తాబేదారులు అయిన బూర్జువా భూస్వామ్యవర్గాలు పాలిస్తున్న దోపిడి, దౌర్జన్యాలను మభ్యపెట్టి ప్రజలను తమ క్రింద పురుగోటానికి యీ వర్గాలు నిరంతరం కృషిచేస్తుంటాయి. ఉన్న పత్రికలు యితర ప్రచార సాధనాలను అతి విస్తారంగా అమాన్నికలు వినియోగిస్తున్నారు కార్మికులు, రైతాంగం యితర పీడితవర్గాలు దోపిడికోసం పని చేసే పోరాటాన్ని విఫలం చేయటం ఈ పత్రికల ప్రధాన లక్ష్యం.

అందువల్లనే ఈ వర్గాలకు పత్రికలలో వాస్తవ విషయాలు వ్రాయటమంటేనే గిట్టదు. అంతరాలుగా వీరు పీడిత ప్రజలపై సాగిస్తున్న దోపిడీ, దౌర్జన్యాలు, మోసాలు, కుట్రలు. కుయుక్తులు అన్ని బహిర్గతమవుతాయని తగని భయం.

దేశంలోనున్న పేరొందిన పత్రికలు ఈరోజు దోపిడి వర్గాల కొమ్ము కాసేటంగా కాస్తున్నాయి.

అభివృద్ధిగల పత్రికా రచయితల సమాఖ్య 15 వ వార్షికోత్సవ సందర్భంలో ఈవిధంగా తీర్మానించారు.

"దేశంలో వుండే పత్రికలలో ప్రధానభాగం ప్రతి ప్రగతిశీల దర్శకు వ్యతిరేకంగా నిలబడటమే గాక, దోపిడి వర్గాలకు గులాముగా ప్రవర్తిస్తున్న విషయం బయటపడుతున్నాయి. అంతేగాక వారు పడిపిన గోష్టిలో వార్తాన్ని శ్రీ వలంటిరావు మొదలు ప్రతి ఒక్కరు దేశంలో పత్రికలన్నీ ఎలా గుత్తవర్గాల చేతుల్లోకి పోయాయో అవి ఎలా ప్రజా వ్యతిరేకంగా తయారయ్యాయో సవివరంగా చెప్పారు "స్వతంత్రమైన" పత్రికాలోకం అనండే వీటి స్వరూపాన్ని బట్టబయలు చేశాయి." వార్తలు ఎన్నిక మైనవి. వ్యాఖ్యకు స్వేచ్ఛవున్నదనే సూత్రం కేవలం ప్రజలను మోసం చేయటానికి వీరు వినియోగించుకుంటున్న సంగతి ఈ మహాసభ వారు ఎన్నడు లేనంతగా బహిరంగ పరిచారు "వాస్తవ విషయాలను" ప్రకటిస్తారనే వారన ఏమాత్రం వాస్తవం గాదన్న విషయాన్ని" వీరు ప్రపంచానికి పూటాపూతగా తెలియ జేశారు.

1971 జనవరిలో హవానాలో జరిగిన పత్రికా రచయితల అంతర్జాతీయ సమావేశ 7 వ కాంగ్రెసు ప్రారంభోత్సవ సందర్భంలో క్యూబా విదేశాంగ మంత్రి, క్యూబా కమ్యూనిస్టుపార్టి కేంద్రకమిటి సభ్యుడు అయిన డా. రావుల్‌రావో యిలా చెప్పారు

"వ్యక్తిగత, గుత్తపెట్టుబడిదారుల చేతులలో ప్రచార సాధనాలు ఉన్నంతకాలం, నిర్బంధాలు, పుక్కిలింత కాలం, కష్టాలతోబాటు, మన బాధ్యతలు, కర్తవ్యాలు కూడ మనుగుడిస్తాయి. ఇలాంటి పరిస్థితి వున్నంత కాలం అబద్ధాలు, నిందలు, ఇతర చేయ అంతా వుంటుంది పత్రికా రచనా వృత్తి నీతిసూత్రాలను రక్షించడానికి జరిగే పోరాటానికి. సామ్రాజ్య వాదానికి, దాని తన్నుకు ప్రధానాధారాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి పరస్పర సంబంధమున్నది, మనం జీవన్మరణ పోరాటంలో మునిగి వున్నాం.

కాన వివిధ రంగాలలో దోపిడి వర్గాలు, సమాజాన్ని ముంచెత్తుతున్న తప్పుకు ప్రచారాలను, అబద్ధాలను, నిందలను, కుట్రలను ఎప్పటి కప్పుడు మన పత్రిక బట్టబయలు చేస్తూ ప్రజలకు నిజం తెలియజేయాలి. వారి విముక్తికోసం, వారి సమరశీల పోరాటాలను ముందుకుపోయే సాధనంగా మనపత్రికలు పని చేయాలి జాతీయ ప్రజాతంత్రంకోసం, శోషణలేని కోసం నిరంతరం కృషిచేయాలి. పార్టీ సభ్యులను, కార్మికవర్గాన్ని, వ్యవసాయ కార్మికులు రైతాంగాన్ని యితర ప్రజాతంత్ర శక్తులను మేల్కొలిపి ఉత్తేజపరచి సమరశీల పోరాటాలకై ముందుకుపరికించే ఒక నిర్మాణగా మన పత్రిక పనిచేయాలి

కమ్యూనిస్టు పత్రికాలోకంలో ధృవతారలుగా వెలుగొందుతున్న ఇస్క్రా, ప్రవదాలు ఒకటి రెండు ఉదాహరణలు ముఖ్యంగా మార్గదర్శకంగా పురాణాలు

రష్యా కమ్యూనిస్టుల సమరశీల పత్రిక (ఇస్క్రా) కార్మికవర్గ విప్లవ విద్యానాని పారకాలా పనిచేసింది. జీవితాలకి సంబంధించిన అన్ని విషయాలను నాచారణంగా చాసేది. కార్మికుని కేవలం స్థానికమైన సంకుచిత తత్వంనుండి విశాలమైన సాంస్కృతిక, రాజకీయ దృక్పథానికి మళ్ళింది. సర్వసాధారణమైన విషయాలనుండి కార్మికవర్గాన్ని విషయాలను, మార్క్సిజాన్ని వివరించేది. కార్మికవర్గ మిలో నిరంతరం సోషలిస్టు చైతన్యాన్ని కలుగజేస్తూ. వారి పోరాటాలను సోషలిస్టు లక్ష్యంతో, సమన్వయం చేస్తూ వచ్చినది "

"సోదాడే కార్మిక వర్గానికి ప్రచార అస్త్రంవంటి కార్మికవర్గ పాక్షిక కోర్కెలతో ప్రజా సాధారణ లక్ష్యం (జారు ప్రభుత్వాన్ని కూలద్రోయటం)తో వాడ తక్యంగా సమన్వయం చేసింది."

భారత కమ్యూనిస్టుపార్టి జాతీయసమితి దేశంలో ప్రజాసమీకరణ, పోరాటాలు సమర్థవంతంగా నిర్వహించినది. జూన్ 1 వ తేదీన దేశవ్యాప్తంగా జిల్లాకేంద్రాలలో ఎన్నికలు జరిపి మన కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని నొక్కి చెప్పనది.

అభ్యుదయమైన సాంఘిక, ఆర్థిక దృక్పథాలను లేవదానికి ప్రతిబంధకంగా వున్న రాజ్యాంగాన్ని తగు పద్ధతిగా సవరించటం, భూగరిష్ట పరిమితి పరించు చట్టాలను లేవటం, వ్యవసాయ కార్మికులకు (ప్రభుత్వ) భూములు పంచటం, సీలింగ్‌కు అనర్హంగావున్న భూములను పంచటం, కార్మికవర్గానికి జాతీయకనీస అదాయాన్ని నిర్ణయించటం, గుత్తపెట్టుబడులను దెబ్బకొట్టడం, ఆర్థిక అసమానతల తొలగించటం, నిరుద్యోగాన్ని రూపుమాపటం. మొదలుగాగల కార్యక్రమం మన పార్టి తీసుకున్నది. ఈ కార్యక్రమాన్ని విపిన కోణాలనుండి వివరించి కార్మికులు, రైతాంగం, యువకులు వారి సమస్యల ఎత్తి చైతన్యవంతులై పోరాడేటట్లు మన పత్రికలు నిరంతరం కృషిచేయాలి మన విధానాలు, అర్థవంతంగా, సూటిగా సమన్వయంగా మన పార్టీ సభ్యులు ఇతర ప్రజానీకం హృదయాలలో ప్రతిధ్వనించాలి. వారి చైతన్యాన్ని జాగృత మొనరించాలి ఉత్తేజితులను చేసి ముందు తరికించాలి

జాతీయ సమితి తీసుకున్న యీ పోరాట కార్యక్రమాన్ని కేవలం ప్రజలకు తెలియజేయటం మాత్రమే కాదు. కావలసినది. ఆ కార్యక్రమాన్ని అమలు జరుపుటకు ప్రజాభిప్రాయాన్ని మలచటం కూడా నెరుపులోనూ. చాకచక్యంగానూ మన పత్రికలు ఈ పని చేయాలి.

దేశంలో ఆర్థిక పరిస్థితి తీవ్రంగా వుంది. ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. నిరుద్యోగం విపరీతంగా పెరుగుతున్నది. వీటికేదైన పరిష్కారం కావాలంటే భూస్వామ్య, గుత్తపెట్టుబడి వర్గాలకు వ్యతిరేకంగా తక్షణం తీవ్రమైన దృక్పథం తీసుకోవలసిన అవసరాన్ని ప్రజాబాహుళ్యానికి నిరంతరం తెలియజేయాలి

ఎన్నికలలో అభివృద్ధినిరోధక శక్తులు ఓడిపోయాయేగాని, వాటిశక్తి యింకా నశించలేదన్న సంగతి, కాంగ్రెసులోవున్న అభివృద్ధి నిరోధకశక్తులతో కలిసి వీరు నిరంతరం ప్రతి అభివృద్ధికర కార్యక్రమాన్ని ప్రతిఘటిస్తారనే వాస్తవం ప్రకాశికావికి చక్కగా అర్థంకావాలి.

ఈ పరిస్థితులలో ప్రజాసమీకరణ, ప్రజాపోరాటం, ప్రజా పోరాటాలద్వారా మాత్రమే అతివాద ప్రజాతంత్ర శక్తుల ఐక్యతను కాంగ్రెసులోవున్నవారితో సహా ముందుకు తీసుకుపోగలం అభివృద్ధినిరోధకులు ప్రతిఘటనను బద్దలు చేయగలము. కొత్తి కాంగ్రెసు నాయకత్వం రాజీ విధానాలను బహిరంగపరచగలం. ఈ ప్రజాసమీకరణ, పోరాటాలను తక్కువ అంచనా వేయటం, స్వతంత్ర సమరశీల వర్గపాతను తక్కువ

(మిగతా 3 వ పేజీలో)

రష్యన్ భాష బోధకునికి వీడ్కోలు

గుంటూరులో

గుంటూరు, మే 16

ఇస్కస్ ఆధ్వర్యాన రష్యన్ భాషా తరగతుల స్నాతకోత్సవం, రష్యన్ భాషాధ్యాపకుడు శ్రీ పి. ఎల్. ఎస్. శర్మ వీడ్కోలుసభ గుంటూరులో ఈ నెల 8 వ తేదీన శ్రీ వెంకటేశ్వర దాల కుటీరంలో జరిగింది.

సభకు గుంటూరు ఇస్కస్ అధ్యక్షులు శ్రీ జి. నారాయణరావు అధ్యక్షత వహించారు. విద్యార్థి ప్రతినిధి శ్రీ పి. సుబ్బారావు స్వాగతం చెప్పారు.

శ్రీ జి. నారాయణరావు ప్రసంగిస్తూ మన ప్రజలు రష్యన్ భాష నేర్చుకోవటం ద్వారా భారత్ - సోవియట్ మైత్రి బలపడుతుందన్నారు.

మనభాష నేర్చుకోవటంవల్ల సోవియట్ ప్రభుత్వం, ప్రజలు చూపుతున్న శ్రద్ధను కూడా ఆయన వివరించారు. రష్యన్ భాష నేర్చుకున్న విద్యార్థులను ఆయన అభినందించారు.

మేనేజింగ్ కమిటి సభ్యులు శ్రీ ఆర్. భీమారావు మాట్లాడుతూ, రష్యన్ భాష చెప్పాలనే ప్రతిపాదన చాలా సంవత్సరాలుగా వుందని, అది యీ సంవత్సరం సవరీకృతమైనందుకు సంతృప్తిగా వుందని అన్నారు.

గుంటూరు ఇస్కస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ నెలలో రష్యన్‌భాష సర్టిఫికెట్ల కోర్సు పరీక్షకు 16 మంది వెళ్ళనున్నారని, అందులో 7 గురు మహిళలున్నారని తెలిపారు. రష్యన్ భాషా తరగతులు శ్రీ వెంకటేశ్వర రుటీరీలో నిర్వహించేందుకు కృషిచేసినమేనేజిమెంటుకు ఆయన అభినందనలు తెలిపారు.

గుంటూరు, విజయవాడలలో రష్యన్ భాషా తరగతులు నిర్వహించిన లెక్చరర్ పి. ఎల్. ఎస్. శర్మకు విద్యార్థులు రష్యన్ భాషలో తమ చిరునామా లిచ్చారు.

విద్యార్థి లిచ్చిన వీడ్కోలుకు శ్రీ పి. శ్రీ ఎల్. ఎస్. శర్మ సమాధానమిస్తూ, యీ రష్యన్‌భాషా తరగతులలో పాల్గొన్న సుమారు 30 మంది విద్యార్థులు ఎంతో ఆసక్తితో, బాధ్యతతో నేర్చుకొన్నారన్నారు.

ఎన్ మంగా దేవి, పి. శాంతి శ్రీ. టి. మల్లేశ్వరిరెడ్డి, పి. రామచంద్రరావు తదితరులు కూడా మాట్లాడారు. శ్రీ రామచంద్రరావు రష్యన్‌భాషలో మాట్లాడిన అనంతరం శ్రీ పి. సుబ్బారావు వందనసమర్పణ చేశారు.

తర్వాత రష్యన్‌భాషా అధ్యాపకుని గౌరవార్థం విందు ఏర్పాటుచేశారు.

నడిరోడ్డుపై దోపిడి

హైదరాబాదు, మే 15

జమ్మికుంట హుజూరాబాదురోడ్డులో బలరామ్ అనే వ్యక్తి తన కుటుంబంతోసహా వెళుతుండగా, అయిదుగురు అపరిచిత వ్యక్తులు వారిపై కర్రలు కత్తులతో దాడి చేసి, సుమారు రు. 350/-లు దోచుకు చేసి నగలు ఇతర వస్తువులను దోచుకొని పారిపోయారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

దేశానికే సవాలుగా తయారైన నిరుద్యోగ ఇంజనీర్ల సమస్య

న్యూఢిల్లీ, మే 16

గత మూడునెలల్లో సుమారు 30 వేల మంది ఇంజనీర్లకు ఉద్యోగ కల్పన చేసినట్లు అధికారపూర్వకంగా చెప్పినా, 1968 సంవత్సరాంతానికి నిరుద్యోగ ఇంజనీర్ల సంఖ్య 57,000 అను, 1970 సంవత్సరాంతానికి 63 వేలకు పెరిగింది.

ఆపాసమాసిగా పరిష్కరించేందుకు పూనుకుంటే యీ సమస్య పరిష్కారంకాదనీ, పైన పేర్కొన్న నిరుద్యోగ ఇంజనీర్ల సంఖ్య తెలియజేస్తోంది లాక్కాలిక పరిష్కార మార్గంకూడా దీనికి కనిపించడంలేదు అంటే కాదు. భవిష్యత్తులో ఎంతమందిఇంజనీర్లు అవసర మవుతారు అనేదానితో సంబంధం లేకుండా. ప్రతి సంవత్సరం ఇంజనీర్లు తయారవుతున్నారు.

ఇంజనీర్లకు స్వంతంగా ఉపాధి కల్పన చేసుకోడానికై, పారిశ్రామిక పథకాల్లోను, పట్టణ పథకాల్లోను శిక్షణ ఇవ్వడం వగైరా అనవసు ఉపాధి కల్పనావకాశాలను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కల్పించాయి. ఇంజనీర్లకు స్వయంగా ఉపాధికల్పనకు, చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పుకోడానికి మార్చి వరకు స్టేట్‌బ్యాంకు, దాని బ్రాంచీలు సుమారు 900 మంది ఇంజనీర్లకు రుణాలు యిచ్చాయి. వివిధ ట్రైనింగ్ పథకాల క్రింద సుమారు 5 వేల మంది ఇంజనీర్లకు ఉపకార వేతనం ప్రాతిపదికపైన తాత్కాలికంగా ఉపాధికల్పన చేయాలనింది. నార్మల్ ప్రణాళిక తయారీలో బాగంగా చేట్టిన ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి పరిశీలన ప్రాజెక్టుకు 1969-71 సంవత్సరాలకు రు. 4.5 కోట్లు కేటాయించి, 3600 మంది ఇంజనీర్లకు ఉపాధికల్పన చేశారు.

పై ఉద్యోగాలు తగినంతగా లేకపోయినా, ఆర్థికపరకాలు విజయవంతం కావడంపైనే, యీ ఉద్యోగాల కొనసాగింపు ఆధారపడి వుంది.

ఈ ఉపాధికల్పనకూడా అర్హులకు తగినది కాదు. ఉదాహరణకు పెట్రోలియం పేస్ట్ సర్వీస్ లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్లను మేనేజర్లుగా నియమించడం జరిగింది. 1969 సంవత్సరాంతానికే అర్హులకు తగినట్లుగా కాకుండా, తక్కువ స్థాయి ఉద్యోగాలు యిచ్చి పనియోగించుకున్న ఇంజనీర్ల సంఖ్య సుమారు 37 వేల మంది.

అంచనా లేకుండా విద్యార్థులకు శిక్షణ

1965-66 సంవత్సరంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ఫలితంగా, ఇంజనీర్లలో నిరుద్యోగం వచ్చిన విషయం అందరికీ తెలిసినదే. మూడవ ప్రణాళిక లక్ష్యాలను మించి, సాంకేతిక సంస్థలలో విపరీతంగా విద్యార్థులను చేర్చుకోవడంవల్ల నిరుద్యోగం వ్యాపించింది. 1963 లో సంభవించిన ఆర్థిక మాంద్యంవల్ల మొత్తం ఇంజనీర్లలో 53 శాతం మందికి, విపరీతంగా విద్యార్థులను చేర్చుకోవడంవల్ల 47 శాతం విద్యార్థులను నిరుద్యోగం సంభవించినట్లు భారత మానవ శక్తి పరిశోధన సంస్థ తెలియజేసింది.

రెండవ, మూడవ ప్రణాళికా కాలాల్లో ఇంజనీరింగువిద్యలో డిగ్రీ, డిప్లొమా స్థాయిలో అవకాశాలు బాగా పెరిగాయి. ఇంజనీరింగు విద్యవల్ల విద్యార్థుల్లో మోజు బాగా పెరిగిపోయింది. పరిశీలనా 1950-51 లో డిగ్రీ స్థాయిలో 4,120 సీట్లు, డిప్లొమా స్థాయిలో వుండే 5,903 సీట్లు, వుండగా 1966-67 సంవత్సరంలో ఆ సీట్లు 25 వేలకు, 49 వేలకు పెరిగిపోయాయి.

1967లోనే ఇంజనీరింగ్ విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరిగినదాని దుష్ఫలితాలు బహిర్గతంఅయ్యాయి ఫలితంగా 1967-68 సంవత్సరంలో వున్న సాంకేతిక సంస్థలన్నింటిలో మూడవ వంతు సంస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1968-69 సంవత్సరంలో డిగ్రీకోర్సుకు 17 వేలు, డిప్లొమా కోర్సుకు 27 వేలు మాత్రమే అడ్మిషన్లు వచ్చాయి.

భారతదేశంలో మానవశక్తి సంవత్సరానికి 10 నుండి 12 శాతంవరకు పెరుగుతుండగా, ఆర్థికాభివృద్ధి రేటు 5 శాతం కంటే తక్కువగా వుంది. అట్టి స్థితిలో, ఆర్థికంగా లాభాలు సమకూర్చిపెట్టే వ్యాపారపరమైన, ఉద్యోగ కల్పనకు అనుగుణంగా ప్రాజెక్టులను ఎంపిక చేసుకోడం సాధ్యంకాదు. ఉపాధి కల్పన క్రమబద్ధంగా లేకపోతే, చాలా దుష్ఫలితాలు సంభవిస్తాయి. ప్రస్తుతంవున్న ఇంజనీరింగ్ విద్యార్థుల అడ్మిషన్లను బట్టి 1968లో ఇంజనీర్ల సంఖ్య 3,32,000 వుండగా, 1973నాటికి వీరిసంఖ్య 4,85,000 కు పెరుగుతుంది. సర్వవసానంగా 1973-74 సంవత్సరంలో సుమారు లక్షమంది ఇంజనీర్లు అదనంగా తయారవుతారు.

(బి. పి. ఎ)

కనుపూరు కాల్వ పూర్తి చేయాలని విజ్ఞప్తి

రైతుల మహాసభ విజ్ఞప్తి

నెల్లూరు, మే 16

కనుపూరు కాల్వ పథకం త్వరితంగా పూర్తి చేయాలింపిగా కనుపూరు కాల్వ రైతుల మహాసభలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి, ఒంగోలు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ డి. వి. రమణారెడ్డి నొక్కి చెప్పారు. దానితోపాటు నెల్లూరుజిల్లాలో యితర అభివృద్ధి పథకాలు కూడా త్వరగా పూర్తి చేయాలింపిగా కోరారు.

కనుపూరు కాల్వ రైతుల మహాసభ నెల్లూరు తాలూకా వెంకటాచలంలో ఈ నెల 9 న జరిగింది.

సభలో ఇరిగేషన్ మంత్రి శ్రీ రొండా నారవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. కనుపూరు కాల్వవల్ల నెల్లూరుజిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలు లాభం పొందుతారని. కాల్వ పీల్చనంత త్వరగా పూర్తయ్యేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు.

ఎన్. జి. ఓల సమ్మెను గురించి ప్రస్తావిస్తూ ఈనెల ఎన్. జి. ఓ. లకు వేతనాలు చెల్లించనని కారణంగా రు. 7 కోట్లు మిగిలాయని, వాటినుండి కనుపూరు కాల్వ పథకం త్వరగా పూర్తయ్యేందుకు రు. 50 లక్షలు కేటాయించాల్సిందని ముఖ్యమంత్రిని కోరామన్నారు.

సభలో ఆర్థికమంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుండి ఆర్థికసాయం లభించేవరకు ఎన్. జి. ఓ. ల కోర్కెలగురించి ఆలోచించే అవకాశం లేదన్నారు. కనుపూరు కాలవ పీల్చనంతత్వరగా పూర్తయ్యేందుకై ప్రాధాన్యతయిస్తామన్నారు.

ఇంకా పరిశ్రమల మంత్రి శ్రీ జి. సి. వెంకన్న, కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ప్రసంగించారు.

విసుకొండలో రికార్డు టర్నోవర్ మార్కెట్

విసుకొండ, మే 16

గుంటూరు జిల్లా విసుకొండలో ముగ్గురికి నేషనల్ హైవే కోటా లైసెన్సులున్నాయి ఒక్కొకరికి గుడ్‌సీడ్ పైప్ కంపెనీ కోటా వున్నది. పట్టణంలో సుమారు 30 లిక్కర్ షాపులున్నాయి

డీలర్లు పైప్లు సరిగా అమ్మకుండా గుంటూరు ప్రాంతంలో బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నట్లు తెలుస్తున్నది.

లిక్కర్ షాపుల్లో ఓనర్లు నెట్టి అడిగితే నేషనల్ కంపెనీ సమ్మెలో వున్నందున పైప్లు రావటంలేదని అబద్ధాలు చెపుతున్నారు.

కనుక వెంటనే పరిశీలించి వారికి పైప్లు సప్లయ్ చేయటానికై ప్రయత్నిస్తామని పాక్ రేడియో తెలిపింది.

"ప్రభుత్వ వ్యతిరేక శక్తులను" తొలగించడానికి రక్షణశాఖ సంస్థలను ఏర్పాటు చేస్తున్నారని పాక్ రేడియో ప్రకటించింది.

బంగ్లాదేశ్‌లో రజాకార్లు

న్యూఢిల్లీ, మే 16

పాక్ సేనలు బంగాదేశ్‌లో రజాకార్ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని పాక్ రేడియో తెలిపింది.

పత్రికలవాళ్ళ పంట

సొదుం రామ్మోహన్

రష్యాలో విప్లవం జరిగినతర్వాత, జనాభాలెక్కల సేకరణవాళ్లు మీ వృత్తి యేమిటని లెనిన్‌ను ప్రశ్నిస్తే ఆయన "సాహిత్యం" అని సమాధాన మిచ్చాడట. లెనిన్ సమాధానంలో వినమ్రత వున్నమాట నిజమే అయినా, అందులో మనం గమనించవలసిన అసలు అంశం అదికాదు.

లెనిన్ పై సమాధానం అనాడు రష్యాలో సాహిత్యంపట్ల ప్రజలకు, సాహితీకారులకు వున్న అవగాహనను, వైఖరిని స్పష్టం చేస్తుంది. అంటే ప్రజలను సమగ్ర చైతన్యవంతులను చేయడానికి ఉపకరించే రచనావృత్తిని అనాటి రష్యన్లు సాహిత్యంగా పరిగణించె వాళ్ళన్నమాట సాహిత్యానికి ఈ విధమైన ఎరిగణన అనాడు ఐరోపా ఏ యూరోపియన్ దేశంలోనూ లేదని ప్రస్తుత సాహితీ విమర్శకుల అభిప్రాయం.

లెనిన్ రచించిన గ్రంథాలను స్మరిస్తే పై విషయం తేలిగ్గా బోధపడుతుంది.

దుర్దృష్టకరమైన విషయం యేమిటంటే ఈ రోజు, 1971 లో కూడా చాలామంది తెలుగు రచయితలకు సాహిత్య నిర్వచనం పట్ల సరైన అవగాహనలేదు.

అలాంటి అవగాహనే వుంటే - ఇంట ద్యూలలో మీ "హోబీ" ఏమిటండీ ? అంటే పుస్తకాలు చదవడం, రాయడం అని జవాబివ్వడు. వాస్తవానికి మన రచయితల్లో చాలామంది అక్షరాలా పైవిధమైన సమాధానమే యిస్తున్నారు. అంతేకాక. ఇప్పుడు పుట్టుకొస్తున్న కథల్నీ, నవలల్నీ గమనించి నా కూడా మన రచయిత (త్రు) లకు

"బంగ్లాదేశ్ విముక్తిపోరాటం కొనసాగుతుంది"

విదేశీవిలేకరులతో మేజర్ ఉస్మాన్ ఉద్ఘాటన

వీనాపోల్ (బంగ్లాదేశ్), మే 16

పాక్ సైనికులకు వ్యతిరేకంగా విముక్తి పోరాటం కొనసాగుతుందని, బంగ్లాదేశ్ ఉద్యమం అణగారిపోతుందని విరుత్సాహ పడవలసిన పరిస్థితులు లేవని జెస్సోర్ రంగంలోని విముక్తిసేనల కమాండర్ మేజర్ ఉస్మాన్ చౌదరి నేడిక్కడ విలేకరులతో అన్నారు.

ఇయిటి సహాయం లేకుండా విముక్తి పోరాటం కొనసాగుతుందా? అని ఒక విదేశ విలేకరి వెలిబుచ్చిన సందేహానికి సమాధానంగా ఆయన పై విషయం తెల్పారు.

ఏ విదేశ సహాయం లేకపోయినాసరే మేము మా పోరాటాన్ని కొనసాగిస్తాం అని మేజర్ ఉస్మాన్ దృఢంగా చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"పాక్ సైనిక ప్రభుత్వం నిరాకరించిన ప్రజాతంత్ర వ్యవస్థాపనకోసం మేము పోరాడుతున్నాం.

పాక్ ప్రభుత్వానికి అందచేసే ఆర్థిక సైనిక సహాయాలను కాంతికాముక దేశాలు వెంటనే ఆపుతాయని మేము ఆశిస్తున్నాము. అలాగే పాక్ సేనల మూకుమ్మడి హత్యను నిరోధించడానికి కూడా అవి తక్షణే తీవ్రతి లేవాలి. ప్రపంచంలో అన్ని దేశాలకంటే ముందు ప్రజాతంత్ర పద్ధతిని నెలకొల్పిన బ్రిటన్ ప్రభుత్వం సైతం బంగ్లాదేశ్ ఉద్యమాన్ని పాక్ అంతరంగిక సమస్యగా పరిగణించడం విచారకరం.

బంగ్లాదేశ్ ప్రజల పట్ల న్యూయార్క్ టైమ్స్ పత్రిక కైతే సానుభూతి వుంది కాని వాషింగ్టన్ ప్రభుత్వానికి మాత్రం ఆ సానుభూతి లేదని మేజర్ ఉస్మాన్ న్యూయార్క్ టైమ్స్ విలేకరితో అన్నారు. బహుశా వియత్నామ్ అనుభవాల కారణంగా అమెరికా ప్రభుత్వం మౌనం వహించి వుండవచ్చునని ఆయన అన్నారు.

మేజర్ ఉస్మాన్ మరోకవిలేకరి ప్రశ్నకు సమాధానమిస్తూ, భారత్‌నుంచి తమకు ఆయుధాలు సరఫరా కావడం లేదని తెల్పారు. మాకు భారత్‌నుంచి ఆయుధాలే వచ్చివుంటే ఏప్రిల్ మొదటి వారంలోనే మేము మొత్తం జెస్సోర్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోగలిగి వుండుము అని ఆయన అన్నారు.

తమ దగ్గరవున్న ఆయుధాలన్నీ పాక్ సైనికుల నుంచి స్వాధీనం చేసుకున్నవేనని చెబుతూ తమ చేతిలో వున్న చైనా గుర్తుగల తేలికరకం మరతుపాకిని ఆయన విలేకరులకు నిదర్శనగా చూపారు.

విముక్తి సేనల్లో హిందువులు, ముస్లింలు ఇరుతెగలవారు వున్నారని మేజర్ ఉస్మాన్ చెప్పారు.

ప్రస్తుతం కాలేజి విద్యార్థులకు పోరాట శిక్షణ ఇస్తున్నామని కూడా ఆయన తెలిపారు

ముజిబర్ రహ్మాన్ కానీ, ఆయన అనుయాయులు కానీ ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోనేలేదని. యుద్ధం తప్పనిసరిగా చేపట్టవలసిన అవసరాన్ని పాక్ ప్రభుత్వమే సృష్టించిందని మేజర్ ఉస్మాన్ స్పష్టీకరించారు.

బంగ్లాదేశ్‌లో పోలీసు స్టేషన్లు

ముజిబ్‌నగర్, మే 16

తమ పరిపాలనక్రింది ఉన్న ప్రాంతాలలో బంగ్లాదేశ్ ప్రభుత్వం పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేస్తున్నది

రాజ్‌షాహి జిల్లాలో ఇప్పటికే మూడు పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేశామని బంగ్లాదేశ్ ప్రభుత్వప్రతినిధి ఒకరు తెలిపారు.

ఆ జిల్లాలో పోలీసు పరిపాలనా వ్యవహారాలను పర్యవేక్షించే నిమిత్తం ప్రత్యేక పోలీసు అధికార్లను నియమించారు.

త్వరలోనే మిగత ప్రాంతాలలో కూడా మరిన్ని పోలీస్ స్టేషన్లు ఏర్పాటవుతాయని ఆ ప్రతినిధి వెల్లడించారు

కీలకమైన బ్రిడ్జి ప్రేల్చివేత

కృష్ణానగర్, మే 16

కుష్టియా జిల్లాలో వున్న కీలకమైన రైలు బ్రిడ్జిని విముక్తిసేనల గెరిల్లా దళాలు నేడు ప్రేల్చి వేశాయి.

ఈ బ్రిడ్జి ధర్మకీకు 6 మైళ్ళ దూరంలో వున్నది. అలియాగంజ్ వైపువెళ్ళే రైళ్ళు ఈ బ్రిడ్జి మీదుగానే ప్రయాణం చేయవలసి వుంటుంది.

ఈ బ్రిడ్జిని ప్రేల్చివేయటంతో పాకిస్తాన్ సైన్యం ముందుకు వెళ్ళేందుకు మార్గం లేదని పరిహద్దులకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

విముక్తి ప్రాంతాలలో పోలీసు స్టేషన్లు

విముక్తిప్రాంతాలలో బంగ్లాదేశ్ ప్రభుత్వం పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నది.

రాజ్‌షాహిజిల్లాలోని నౌగాన్‌లో నిన్న మూడు పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ముజీబ్ నగర్‌లో తెలియచేశారు.

నౌగాన్‌లో పరిపాలన నిర్వహణకు పోలీసుస్టేషన్ ఆఫీసర్ నునియమించారు. ఇక్కడ ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను, యిద్దరు కానిస్టేబుళ్ళను నియమించారు.

బంగ్లాదేశ్‌లోని యితర ప్రాంతంలో త్వరలోనే ఎక్కువ పోలీసుస్టేషన్లను ఏర్పాటు చేస్తారు.

కుష్టియా సబ్-డివిజన్‌లో పౌరుల హత్య

కుష్టియా సబ్-డివిజన్‌లో అనేకమంది పౌరులను పాకిస్తాన్ సైన్యం హత్యచేసింది.

మూకుమ్మడి హత్యాకాండలో పాల్గొనేందుకు స్థానిక బెంగాలీయేతర ముస్లింలు కూడ నిరాకరించారు ఈ విషయాలనుజిల్లాఅవామీ లీగ్ కార్యదర్శి నంసూర్ అలాందాదు తెలియ చేశారు.

కుష్టియాలో ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు పశ్చిమ పాకిస్తాన్ సైన్యం యితర జిల్లాలలోని సంఘ వ్యతిరేక శక్తులను వినియోగిస్తున్నది. ఈ జిల్లాలో 350 మంది పాకిస్తాన్ సైనికులను మార్పిలో పంపివేశారు.

మోహెర్‌పూర్‌కు 10 మైళ్ళదూరంలో వున్న ఇస్లాం ఇల్యాఢార్‌పూర్, అనంద్ మార్గ్ గ్రామాలలో 20 ఇండ్లకు పాకిస్తాన్ సైనికులు నిన్న నిప్పంటించారు.

భుట్టో ప్రకటన

రాజకీయపరిష్కారాన్ని అమలుపరిచేందుకు తనకు అనుమతి స్తే పశ్చిమ పాకిస్తాన్, తూర్పు బెంగాల్‌లను యింకా ఐక్యంగా వుంచవచ్చునని పీపుల్సు పార్టీ నాయకుడు భుట్టోయింకా విశ్వసిస్తున్నాడని లండన్‌నుండి వెలువడే అబ్జర్వర్ పత్రిక తెలిపింది.

ఈ పత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో భుట్టో మాట్లాడుతూ తనపార్టీ మొదట యిచ్చేది ఫెడరల్ తరహా వ్యవస్థ, న్యాయమైన ఆర్థిక పరిస్థితి అని అన్నారు.

ముఖ్యమయిన విషయం ఏమంటే సాధ్యమయినంత త్వరలో రాజకీయ పరిష్కారాన్ని కనుగొనటం బంగ్లాదేశ్ ప్రజల మనస్సులో అసహ్యత, కళ్ళల్లో క్రోధాగ్ని వున్నప్పుడు దీర్ఘకాలంగా అక్కడే సైన్యం వుండటం మంచిది కాదు.

తూర్పు బెంగాల్‌లో సైనిక పాలను వెంటనే రద్దు చేయటం అవసరం, అప్పుడే తూర్పుబెంగాలియులతో మాట్లాడటం సాధ్యం.

పాకిస్తాన్‌కు రు. 51 కోట్ల నష్టం

కలకత్తా, మే 15

బంగ్లాదేశ్ నుండి ఎగుమతులు పూర్తిగా నిలిచిపోవడంవల్ల పాకిస్తాన్ గత ఏడు వారాల్లో 51 కోట్ల రూపాయలు నష్టపోయింది.

దీనికితోడు పశ్చిమ పాకిస్తాన్, తూర్పు బెంగాల్‌లమధ్యవాణిజ్యాన్నిచూస్తే ఈ నష్టం ఇంకా అనేకకోట్లు వుంటుంది.

అనేక నిత్యజీవితావసర వస్తువులకు, ప్రత్యేకించి నూలు వస్త్రాలకు పశ్చిమ పాకిస్తాన్ తన మార్కెట్‌ను కోల్పోయింది. పశ్చిమ పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్‌కు నూలు వస్త్రాల ఎగుమతివల్ల సాలీనా 119 కోట్ల రూపాయలు వస్తుంది.

సహాయ నిరాకరణోద్యమంవల్ల మార్చి 25 నాటి నుండి పాక్ సైనికుల మారణహోమం వల్ల తూర్పు బెంగాల్‌లోని 133 టీ తోటలు మూలపడ్డాయి, తోటల కార్మికులు అత్యధిక సంఖ్యాకులు భారత సరిహద్దులోకి వచ్చి తలదాచుకున్నారు.

బంగ్లాదేశ్ నుండి మరో ముఖ్యమైన నిత్య జీవితావసర వస్తువు-తమలపాకు ఎగుమతి ఆగిపోవడంవల్ల పశ్చిమ పాకిస్తాన్ అలమటిస్తున్నది. మార్చి 16 నాటికే తమలపాకు దర నేడు 1కి 150రూపాయలు వుంది. బంగ్లాదేశ్ నుండి ఎగుమతి పూర్తిగా నిలిచిపోవటంతో పశ్చిమ పాక్‌ను అనుకొనివున్న భారత సరిహద్దు గుండా తమలపాకుల తెప్పించుకునేందుకు పెద్దమొత్తాలు ఖర్చు పెడుతున్నారు.

పశ్చిమపాకిస్తాన్‌లోన్యూస్‌ప్రింట్‌కొరత విపరీతంగా వుంది. మార్చి 2 నుండి ఈ ఫ్యాక్టరీలు పనిచేయడం లేదు. చైనానుండి అందిన కొద్దిపాటి న్యూస్‌ప్రింట్‌తో నాలుగు పేజీలతో పత్రికలు వెలువడుతున్నాయి

తూర్పుబెంగాల్‌నుండి ఎగుమతుల పునరుద్ధరణకు పశ్చిమ పాకిస్తాన్ యమయాతనలు పడుతున్నది అతి కష్టంమీద మూడు నౌకలు జనవరిలో బయలుదేరాయని గత రెండు దినాల్లో ఇక్కడికి వచ్చిన వారు చెప్పారు.

అగ్నిబాధితులకు సహాయం

విజయవాడ, మే 16

ఉయ్యూరులో ఈనెల 5వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు పోగొట్టుకున్న దాదాపు 61 మందికి రు. 50 ల చొప్పున గన్నవరం తాసిల్దారు సహాయాన్ని అందచేశారు.

ఇదిగాక జిల్లాకలెక్టరు సంజీవరావు చేసిన దుస్తులను తలకొక ఇత చొప్పున పంచి పెట్టారు.

సత్వరసహాయానికై విజ్ఞప్తి

ఈ నెల 4 వ తేదీన మధ్యాహ్నం అజిత్ సింగ్ నగర్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన [illegible] తక్షణం పంపదగిన సహాయం చేయాలని అజిత్ సింగ్ నగర్ కమ్యూనిస్టు [illegible] దర్శి కె. సుబ్బారావు ఒక విజ్ఞప్తి [illegible]

గుంటూరులో బాలిగా వర్ధంతి సభలో జిల్లా కలెక్టరు శ్రీ వెంకటరత్నం, డాక్టరు పి.వి.జి తిలక్, నాళం నరసింహారావు, శ్రీమతి ఎ. కమలాదేవి గారలు.

డేవిస్ కప్

ఇంటర్ జోన్ సెమీ ఫైనల్స్‌కు భారత్ చేరిక

జపాన్‌పై 3-2 ఆధిక్యతతో భారత్ గెలుపు: లాల్ విజయం: ముఖర్జీ ఓటమి

టోక్యో, మే 17

తూర్పు మండలం డేవిస్ కప్ ఫైనల్స్‌లో జపాన్‌పై భారత్ 3-2 ఆధిక్యతతో విజయాన్ని సాధించి ఇంటర్ జోన్ సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నది.

రివర్స్ సింగిల్స్‌లో ప్రేమ్‌జిత్ లాల్ తొషిరో సకాయిని 6—2, 6—2, 6—4 స్కోరుతో ఓడించటంతో భారత్ 1 ఆధిక్యతను పొందింది. దీనితో భారత్ తూర్పు మండలం ఛాంపియన్‌షిప్‌ను పొందింది

సకాయి తొమ్మిదిసార్లు సర్వీసును డార విడవటంతో అట నిరుత్సాహంగా సాగింది. ప్రేమ్‌జిత్‌లాల్ పూర్తిగా విజృంభించి స్ట్రెయిట్ సెట్లలోనే సకాయిని ఓడించాడు. సకాయి ఓటమికి ప్రధాన కారణం సర్వీసు కంట్రోలు లేకపోవటం ఫస్ట్‌సర్వీసును సరిగా చేయలేక పోయాడు. దీనితో సెకండ్‌సర్వీసు అతిమామూలు స్థాయిలో చేయటం లాల్‌దీన్ని అవకాశంగా తీసుకొని మంచివాటిగా బాల్‌ను వెనక్కు పంపించటం జరిగింది.

లాల్ ఎలాంటి తొణుకుబెణుకు చూపించకుండా నెట్‌వరకువచ్చి బాల్‌ను చాలాదూరంగాను, పక్కని ప్లేస్‌లోను కొట్టాడు. దీనితో సకాయి తికమక పడిపోయాడు.

23 సంవత్సరాల సకాయి కొద్దినేపు మాత్రమే తన పూర్తి స్థాయికి రాగల్గాడు. కంగారుపడిపోయి చెమటతో తడిసిపోయాడు.

ప్రేమ్‌జిత్ లాల్ విజయంతో భారత్ ఇంటర్‌జోన్ సెమీఫైనల్స్‌కు చేరుకున్నది.

ఆట ముగిసినతర్వాత భారతజట్టు మానేజరు రామనాథన్‌కృష్ణన్ మాట్లాడుతూ "ప్రేమజిత్ దక్కగా ఆడాడు" అనిఅన్నారు.

"నేను యీ రోజు యింతకుముందు కన్నాబాగా ఆడాను. అయితే మొదటి రోజున యదానమీద ఓడిపోయాను. అటలమ్మ పోనిన తర్వాత మూడు నెలలకు మొదటి సారిగా ఆరోజు ఆడాను, నేను యీ రోజు సర్వీసు మంచి వేగంతో చేశానని భావిస్తున్నాను" అని ప్రేమ్‌జిత్‌లాల్ అన్నారు.

సకాయిపై ఇరువు బాధ్యతలను అధికంగా వుంచటం జరిగిందని, అందువలనే సకాయి ఓడిపోయాడని జపాన్ టీమ్ మేనేజర్ కొజివాటనని వ్యాఖ్యానించాడు.

విద్యామంత్రి హర్షం

భారత్ విజయంవల్ల విద్యామంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే తమ హర్షాన్ని ప్రకటించారు.

"ఇది చాల మంచి వార్త. వివిధ క్రీడా రంగాలలో భారత్ పైకి వస్తున్నది. నాకు చాల సంతోషంగా వున్నది" అని ఆయన అన్నారు. టెన్నిస్ క్రీడాకారులకు ఆయన తన అభినందనలు తెలిపారు.

జైదీప్ ఓటమి

మరొక రివర్స్ సింగిల్స్ పోటీలో కిషోర్ యనాగి 6-4, 6-3, 6-1 స్కోర్‌తో జైదీప్‌ముఖర్జీని ఓడించాడు.

జైదీప్ ఓడిపోవడంతో భారత్ 3-2 ఆధిక్యతను పొందింది.

1956 తర్వాత భారత్, జపాన్‌లు పదిసార్లు తలపడ్డాయి. భారత్ ప్రతిసారి గెల్చింది.

సిండికేట్ ఎ.ఐ.సి.సి. మంగింపు

ముసీనగర్, మే 16

సిండికేట్ ఎ ఐ సి. సి. మహాసభలు నేడిక్కడ ముగిశాయి. అంతకుముందు మహాసభ ఆమోదించిన ఆర్థిక రాజకీయ తీర్మానంలో ఇక పై ఎన్నికలలో ఒంటరిగానే పోటీచేయాలని నిర్ణయించుకున్నారు.

పార్టీ ఫిరాయింపుదార్లు శిక్షింపబడే విధంగా రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీచేయాలని మాజీ అధ్యక్షులు నిజలింగప్ప సూచించారు.

మొత్తం 40 అనధికార తీర్మానాలను ప్రతిపాదించటం జరిగింది.

గుడుపాడ స్వామి ప్రతిపాదించిన ఆర్థిక తీర్మానంపై 9 గంటల పైగా చర్చ జరిగింది. మనుభాయ్ పటేల్ [illegible] మాత్రం ఎ. ఐ. సి. సి. ఆమోదించిన [illegible] ఇతర సవరణలన్నీ ఉపసంహరించుకున్నారు

ఇతర రాష్ట్రాలతోపాటు గుజరాత్‌లో ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 17

ఇతర రాష్ట్రాలతోపాటు గుజరాత్‌లో ఫిబ్రవరిలో శాసన సభకు ఎన్నికలు జరగవచ్చునని తెలుస్తున్నది.

కేంద్రంగూడా యిందుకు సుముఖంగా వుందని ఐ. పి. ఎ. విలేకరి వ్రాస్తున్నారు.

ఈ ప్రతిపాదనకు గుజరాత్‌లోని పార్టీలు దాదాపు అంగీకరించాయి.

గుజరాత్‌లో నవంబరు లోపల ఎన్నికలు జరిపిందలేమని, యిటీవల ఈ విషయమై వర్చలు జరిపిన కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. సెప్టెంబరు ఆఖరు వరకు ఈ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయి. అందువల్ల ఎన్నికలు జరిపిందలేమని అభిప్రాయ పడింది.

భారత్, బాహిరిన్ మధ్య ఉపగ్రహ సంబంధాలు

బొంబాయి, మే 17

భారతదేశం, బాహిరిన్‌కాల మధ్య యీ రోజు ఉపగ్రహకమ్యూనికేషన్ సంబంధాలు ఏర్పాటు చేశారు.

పూనా సమీపంలో వున్న అర్బిమాతల కేంద్రంనుండి విజయవంతంగా సమాచారాన్ని పంపించారు.

ముగ్గురి హత్యకు దారితీసిన ఉత్తరం

కొత్తకోట, మే 17

ఉత్తరం కారణంగా చెలరేగిన వివాదం ముగ్గురి మరణానికి దారి తీసిన ఘటన అంబలావత్‌లో నిన్న జరిగింది.

ఒకే పేరుగల ఇద్దరు కార్మికులలో ఒకరికి వచ్చిన ఉత్తరాన్ని మరొకరు తెరిచారు. దీనితో వారిరువురిమధ్య వివాదం చెలరేగింది.

అంబలావత్‌లో జరిగిన ఒక ఉత్సవ సందర్భంగా ఉత్తరం తెరచిన కార్మికుని, అసలు వుత్తరం పొందిన కార్మికుడు కత్తితో పొడిచాడు. అడ్డువచ్చిన మరో యిద్దరినిగూడ పొడిచాడు. 6 గురిని తీవ్రంగా గాయపరిచాడు.

ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. హాస్పిటల్‌లోమరొకరు మరణించారు. కత్తితో పొడిచిన కార్మికుణ్ణి పోలీసులు అరెస్టుచేశారు

కమ్యూనిస్టుపార్టీచే కాగడాల ప్రదర్శన

మూంఫీర్, మే 16

బంగ్లాదేశ్ పౌరులను మూకుమ్మడి హత్య చేస్తున్న పాక్ సేనల అమానుష కృత్యాలను ఖండిస్తూ, బంగ్లాదేశ్‌కు మద్దతుగా గత రాత్రి ఇచ్చట కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన వేలాది కార్మికులు చేత కాగడాలు ధరించి ప్రదర్శన చేశారు

నగరంలోని ముఖ్యమైన వీధులగుండా కార్మికులు కాగడాల ఊరేగింపు జరిపారు.

ఊరేగింపు తర్వాత యాహ్యాఖాన్ దిష్టి బొమ్మను దగ్ధంచేశారు. ఆ తర్వాత టీహార్ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జనరంగ సభ జరిగింది.

ఇడిక్కి ప్రాజెక్టు సమ్మె విరమణ

కొట్టాయం మే 16

ఇడిక్కి హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు తాలూకు నాలుగు కాలువ నిర్మాణానికి చెందిన ఉద్యోగులు నెలరోజుల సమ్మె విరమించారు.

13 రోజులు సమ్మె చేసిన అనంతరం కార్మికులకు, కాంట్రాక్టర్లకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు వారు సమ్మె విరమించారు.

ఎసి-130 విమానంపై వియత్నాంలో మిస్సిలీల ప్రయోగం

సైగాన్, మే 17

ఉత్తర వియత్నాం భూభాగంపైకి వచ్చిన అత్యంత అధునాతనమైన ఎసి-130 అమెరికా విమానంపై విముక్తిసేనలు నేడు మిస్సిలీలు ప్రయోగించాయి.

అయితేవిమానం ప్రేలిపోకుండా కొద్దిలో తప్పించుకున్నదని అమెరికా రక్షణ అధికార్లు చెప్పారు. ఇట్టి బరోపేతమయిన విమానం మీద కూడా విముక్తి సేనలు మిస్సిలీలు ప్రయోగించడం ఇదే ప్రథమమని వారు అన్నారు.

ఆ పర్గాలు తెలిపాయి. ఇంకా ఇట్టి మిస్సిలీ ప్రయోగ కేంద్రాలు ఉత్తర వియత్నాంలో చాలా ఉన్నట్లు తెలుస్తుందని వారు అన్నారు. ప్రస్తుతం ప్రయోగించిన మిస్సిలీలు సోవియట్‌లో తయారయినవని వారు అన్నారు.

బహుళార్థసాధక ఆస్పత్రి పథకం

మద్రాసు, మే 17

రు. 31 కోట్ల ఖర్చుతో బహుళార్థ సాధక సంరక్షణా ఆస్పత్రి పథకాన్ని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తలపెట్టిందని ఆ శాఖ ప్రతినిధి నేడిక్కడచెప్పారు.

ఈ పథకం ఆమోదింపబడితే గనుక దేశంలో ప్రతిజిల్లాలోనూ ఒకేసారి కేంద్రాలను తెరవగలమన్నారు.

టెండరు

రాజమండ్రి తాలూకా రాజానగరం మెంటు యర్రంపాలెం పంచాయతీ తాలూకు కల్వర్టు కట్టుటకుగాను ది. 28-5-1971 తేదీ శుక్రవారం మ॥ 2-30 లకు పంచాయతీ ఆఫీసులో సర్‌పంచ్‌గారిచేగాని వారిచే అనుమతింపబడిన వారి చేతగాని సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండరు డిపాజిట్టు 5% చొప్పున ముందుగా చెల్లించి రసీదు తీసుకున్న టెండరు దాఖలు చేయవలయును. అదేరోజున సా. 5.00లకు సర్‌పంచ్‌గారిచే టెండర్లు పరిశీలింపబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవలయును.

వరుస సంఖ్య	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	5% చొప్పున కట్టవలసిన డిపాజిట్టు
(1)	ఆఫీసు బిల్డింగు రిపేర్లు	800.00	40.00
(2)	స్లాబ్ కల్వర్టు	1200.00	60.00
	మొత్తం	2000.00	100.00

(సం) ఇందుకూరి వెంకట సత్యనారాయణ రాజు,
సర్‌పంచ్, గ్రామ పంచాయతీ, జి. ఎర్రంపాలెం.



చిన్న పొదుపు మొత్తాల మీద ఎక్కువ వడ్డీ రేటు పొందండి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెంచిన వడ్డీ రేట్లు ఈ క్రింద కనుబఱచిన విధంగా ఇప్పుడు అమల్లో ఉన్నాయి.

ఇప్పుడు ఆలస్యం చేయకుండ పొదుపు చేయండి!

	పాత రేటు	పెంచినరేటు
పోస్టాఫీసు సేవింగ్సు బ్యాంక్		
1) ఒక వ్యక్తి ఎకౌంటు, కొందరు కలిసిన ఎకౌంటు ప్రావిడెంట్ ఫండు.	3½%	4%
2) సంవత్సరం పొదుపునా రూ 100 కనీసం మొత్తము	4%	4½%
3) రెండేండ్ల బ్లాకు డిపాజిట్లు	4½%	4½%
పోస్టాఫీసు టైమ్ డిపాజిట్లు	5½%నుంచి6½% వరకు	6%నుంచి7½% వరకు
పోస్టాఫీసు రికరింగ్ డిపాజిట్	6½%	6½%
7 ఎండ్ల నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు (4 వ ఇస్యూ)	7½%	7½%

ఇంకా వివరాలను మీకు దగ్గరకోని పోస్టాఫీసు నుంచి తెలుసుకోండి. లేదా, రాష్ట్రంలో నేషనల్ సేవింగ్స్ ప్రాంతీయ డైరెక్టరుకు వ్రాయండి.

జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ

ఎక్కువమందికొనుగోలువల్ల తక్కువమార్జిన్‌తో అమ్మే
పాపులర్‌షామార్టుకు
దయచేయండి.

దిగ్విజయంగానడుస్తుంది!
విజయవాడ ..... జోడ్యకి 70MM A/c
వైజాగ్ ..... మనోరమ
గుంటూరు ..... విజయలక్ష్మి
సంజయ్ ముంతాజ్ A.G.ఫిలింస్
సూపర్ మ్యూజికల్ హిట్
R.D.బర్మన్ మధుర సంగీతం నిండి.
తెలుగు: రామానాయుడు సమర్పణ
నిర్మాత: సుబ్బరామిరెడ్డి

అందమైన ఆడది ఒంటరిగా కనిపిస్తే.
బరితెగిపోయి ప్రవర్తిస్తారు కొంతమంది
మగాళ్లు. ఘాతకం ఏనాటికైనా అనుభవించక తప్పదు.
విజయధంకా మోగిస్తోంది
రవి బాబు సినిమా సమర్పణలో
రివాల్వర్ రాణి
భక్తవత్సలం ఎడిటింగ్ కుటుంబరావు కెమెరా వైదిరావ్
ప్రముఖ నటీనటులు: కాంచన, పద్మప్రియ, పద్మనాభం, పూర్ణిమ

బీహార్ ప్రభుత్వానికి తుది సడియలు

మరో ఇద్దరు సభ్యుల మద్దతు ఉపసంహరణ

పాట్నా, మే 16

బీహార్ యస్. యస్. పి. నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ నాయకత్వాన వున్న ప్రభుత్వానికి సంయుక్త విధాయక్ దళ్‌కు చెందిన మరో యిద్దరు సభ్యులు మద్దతు ఉపసంహరించుకొన్నారు వీరితో మొత్తం మద్దతు ఉపసంహరించుకొన్న వారి సంఖ్య 17 కు పెరిగింది.

కొత్తగా మద్దతు ఉపసంహరించినవారు వర్నర్ శ్రీ బాబువాకు లేఖలు వ్రాశారు

ఈ విషయాన్ని రాష్ట్ర మాజీమంత్రి కాంగ్రెస్ నాయకులు శ్రీ నాగేంద్రయా పత్రికలవారికి చెప్పారు.

గవర్నరీకు లేఖలు వ్రాసిన వారిపేర్లు ఆయన వెల్లడించలేదు.

మంత్రివర్గ విస్తరణ?

ఇది యిలా వుండగా మంత్రివర్గం విస్తరించ బడవచ్చునని కొత్తగా మరి ముగ్గురు మంత్రులుగా చేరవచ్చునని సంయుక్త విధాయక్‌దళ్ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇప్పటికి మంత్రివర్గంలో 63 మంది వున్నారు.

చర్చలు

జూన్ మాసంలో ప్రారంభమయ్యే బీహార్ శాసనసభ బడ్జెట్ సమావేశంతో కర్పూరీ ఠాకూర్ మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి సంకల్పించి కాంగ్రెస్ అగ్ర నాయకులు నేడు సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

మృతుల సంఖ్య పెరుగుదల

హైద్రాబాద్‌లో భారీ వర్షాల ఫలితంగా

హైద్రాబాద్, మే 16

భారీవర్షాల ఫలితంగా పట్టణంలోనున్న ఒక యిల్లు కూలిపోయిన సందర్భంగా గాయపడిన వ్యక్తి నేడు హాస్పిటలులో మరణించాడు

మరణించిన వ్యక్తిపేరు శ్రీ చంద్రయ్య. ఈయన వయస్సు 60 సంవత్సరాలు. దీనితో భారీవర్షంవలన మరణించినవారి సంఖ్య 5 కు పెరిగింది.

లామ్ క్షేత్రంలో పశు సంపర్క కేంద్రనిర్మాణం

గుంటూరు, మే 16

నాగార్జున ప్రణాళిక కాలంలో గుంటూరు లామ్ వ్యవసాయ క్షేత్రంలో రు. 69 లక్షల వ్యయంతో సంకర పశు సంపర్క కేంద్రాన్ని నిర్మించటం జరుగగలదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ జి. వెంకటరత్నం నేడిక్కడ చెప్పారు.

జిల్లా పాల ఉత్పత్తిదారుల, కోళ్ళ పెంపకందార్ల సభ నేడిక్కడ జరిగింది. ఆ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ప్రతి జిల్లాలోను పశుపోషణశాఖ డివ్యూటీ డైరెక్టర్ పదవిని ఏర్పాటు చేయాలని కోరారు. పశువుల, కోళ్ళ పెంపకం మొదలైన వాటిలో జరిగిన పరిశోధనకు, అమలుకు సమన్వయం చేసేందుకు యీ పదవి అవసరమన్నారు.

పరిశోధన సంస్థలలో ఎన్నో క్రొత్త విషయాలను కనుగొనటం జరుగుతున్నదని, అయితే అదనంగా మాత్రం దీనిని ఎక్కువగా అమలుపరచటం లేదని అన్నారు.

నర్సరావుపేట, మాచర్లలో పాలశీతల కేంద్రాలు

గుంటూరు, కృష్ణా జిల్లాలలో కొళ్ళ పెంపకాన్ని విస్తరించటం జరుగుతున్నదని వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం అన్నారు.

నర్సరావుపేట, మాచర్లలో పాలశీతల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు యీ సందర్భంగా ఆయన వెల్లడించారు. పాల సేకరణ కార్యక్రమాన్ని అమరావతి వరకు విస్తరించ చేయనున్నట్లు తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ యమ్ వెంకటరత్నంప్రసంగిస్తూ, గొర్రెల అభివృద్ధికి ఉన్ని పరిశ్రమ చేపట్టడానికి మాచెర్ల సమీపంలో వెయ్యి ఎకరాల భూమిని సేకరించటం జరిగిందని చెప్పారు.

జిల్లాలో మెట్టసాగుకు, గొర్రెల పెంపకానికి గ్రామీణ ప్రాంతాలలో ఉపాధికల్పనకు పథకాలు రూపొందించబడినా యన్నారు.

రాష్ట్రాలకుపారిశ్రామిక లైసెన్సులు యిచ్చే అధికారం

కరుణానిధి విజ్ఞప్తి

కాంచీపురం, మే 16

రాష్ట్ర ప్రభుత్వాలకు పారిశ్రామిక లైసెన్సులు యిచ్చే అధికారాలు వుండాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు తిరిగి కోరారు

లైసెన్సులు జారీచేయడంలో కేంద్రంపై ఆధారపడవలసి వస్తున్నందు వలన నూతన పరిశ్రమలను ప్రారంభించుటలో రాష్ట్ర ప్రభుత్వాలు నిస్సహాయ స్థితిలో వున్నాయన్నారు. ప్రస్తుత విధానం మారకపోతే రాష్ట్రం ఆర్థికంగాను, పారిశ్రామికంగాను ప్రగతిని సాధించలేదన్నారు.

కాంచీపురం మున్సిపాలిటీ రైస్‌నేజి పథకానికి శంకుస్థాపన చేస్తూ ఆయన నేడు పై విధంగా అన్నారు.

ప్రజా సహకారానికై అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుని విజ్ఞప్తి

కైరో, మే 16

ప్రతి పౌరునికి స్వేచ్ఛ, భద్రత లభించే నూతన దేశాన్ని నిర్మించేందుకు తనకు సహాయం చెయ్యవలసిందిగా ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు అన్వర్ సాదత్ అరబ్బు ప్రజలకు విజ్ఞప్తి చేశాడు.

"అరబ్ రిపబ్లిక్ ఐక్యతను పోలీసు సహకారంతో రక్షించగలనని" తనను చూడవచ్చిన భద్రతాదళాల అధికార్లతో ప్రసంగిస్తూ ఆయన అన్నాడు. దేశంలో శాంతి భద్రతలను మీద్వారా పాడితే, యుద్ధరంగంలో సైనిక దళాలు తమకు భద్రతలేదని భావించరని ఆయన చెప్పాడు.

"ఇప్పటినుండి పౌర స్వాతంత్ర్యాన్ని గౌరవించడం జరుగుతుందని" సాదత్ చేసిన ప్రసంగాన్ని కైరో రేడియో ప్రసారం చేసింది.

ఎదవులనుండి తొలగించబడిన కొందరు మంత్రులు తనకు వ్యతిరేకంగా కుట్ర జరుపుతున్నారని తనను ఒక యువ పోలీసు అధికారి హెచ్చరించినట్లు ఆయన తెలిపాడు.

గత గురువారం ఉదయం రెండుచేవు రికార్డులను అధ్యక్షుని వివాహగృహానికి ఆ యువ పోలీసు అధికారే తీసుకువెళ్ళి అప్పగించాడు. పాలక పార్టీ అరబ్బు సోషలిస్టు యూనియన్ నిర్మాణానికి, ఆ పార్టీ సభ్యుడు కాని మరొకనికి మధ్య జరిగిన తర్కాలు వివరాలు ఆ టేప్ రికార్డులలో వున్నాయని సాదత్ చెప్పాడు.

అరబ్బు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించేందుకు తను ప్రయత్నిస్తే, తనకు రేడియో స్టేషన్‌లో ప్రవేశం లభించకుండా చెయ్యబడినదని తొలగించబడిన నాయకులు వేసుకున్న ఎత్తుకం ఆ టేప్ రికార్డులో బయటపడిందని కూడా అన్నాడు.

తన ప్రభుత్వాన్ని కూలద్రోయటానికై జరిగిన ప్రయత్నమే అది అని ఆయన వర్ణించాడు.

నిరవధికంగా సెలవులు

ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వ అధినేతకి, ప్రభుత్వ రేడియో, టెలివిజన్ విశాగములకు సంబంధించిన మరొకనుగురు ఉన్నతాధికార్లకు, ప్రభుత్వంలో జరిగిన మార్పులకు అనుగుణంగా, నిరవధికంగా సెలవుడు యిచ్చి, యింటర్లకు పంపివేసినట్లు అల్ అహ్రాం పత్రిక తెలిపింది.

సాధారణముగా ప్రభుత్వ అధికార ప్రతినిధిగా భావించబడే సమాచారశాఖ అధినేత మునీర్ హఫీజ్ రెండవసారిజరిగిన ప్రభుత్వ మార్పుల్లో తొలగించబడినట్లు డి. పి. ఎ. తెలిపింది.

ఆయన నిర్వహించే కార్యకలాపాలను రేడియో టెలివిజన్ సంస్థ చైర్మన్ యాహ్యా అబ్దుల్ ఖాదర్ తాత్కాలికంగా స్వీకరించాడు.

ఇందుకు అధికారి పూర్వకమైన వివరణ ఏదీ యివ్వలేదు

కమ్యూనికేషన్ల మంత్రి బర్తరఫు

కమ్యూనికేషన్ మంత్రి కమాల్ హెన్నీ ఖాలిద్‌నుమంత్రిత్వ బాధ్యతలనుండిఅధ్యక్షుడు విడుదల చేశాడు. ఈయనను తొలగించడంతో ఇంతవరకు ఏడుగురు మంత్రులను బర్తరఫు చేసినట్లు మధ్యాసియా వార్తాసంస్థ తెలిపింది.

గత గురువారం ఆదుగురు మంత్రులు, అనేక మంది ప్రముఖ రాజకీయవేత్తలు రాజీనామాలు యివ్వడంతో తనపై జరుపబడిన కుట్రను భగ్నం చేశానని సాదత్ ఒక ప్రకటనలో తెలిపాడు.

ఖాదీర్ స్థానంలో అబ్దుల్ మాలిక్‌ను సాదత్ నియమించినట్లు కూడా ఆ వార్తా సంస్థ తెలిపింది

గత శుక్రవారం జరిగిన జాతీయ పార్లమెంటు అత్యవసర సమావేశం స్పీకర్ డాక్టర్ మహమ్మద్ ఎల్-బీప్‌షుకాయిర్‌తో సహా 18 మంది పార్లమెంటు సభ్యులను బర్తరఫు చేసింది.

నిన్న రాత్రి రెండవసారి జరిగిన మార్పుల్లో ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధికార ప్రతినిధిగా జాషీన్‌షాషీర్‌ను నియమించారు.

కుట్రకు పథకం

ఈనెల 16 న అసుయాన్ జరిపేందుకు వీలుగా ఎదవులు తొలగించబడిన రాజకీయ ప్రత్యర్థులు ఒక పథకాన్ని సిద్ధం చేసుకున్నామని సాదత్ అనుకూల పత్రిక ఒకటి ప్రకటించింది

అధ్యక్షులు సాదత్‌ను ఆయన అనుయాయులను సహా అల్-అహ్రాం సంపాదకుడు హుస్సేన్ హైకల్‌తో సహా అరెస్టులు చెయ్యడానికి ఈ కైరోలోని ప్రధాన సంస్థలన్నిటినీ ఆక్రమించేందుకు కుట్రదారులు పథకం వేసుకున్నట్లు ఆ పత్రిక తెలిసింది.

సైనికుల అరబ్బు సోషలిస్టు యూనియన్ పార్టీ జాతీయ పార్లమెంటు పోలీసు బలాల మద్దతు తమకు కలదనీ, అందుచే తమ కుట్ర విజయవంతం కాగలదనే విశ్వాసంతో కుట్రదారులు వున్నట్లు ఆ పత్రిక తెలిపింది.

ఇథియోపియాతో జరిగే యుద్ధంలో తాము చెయ్యవలసిన త్యాగాలను, ఎంచబడిన నష్టాలను తక్కువ అంచనా వేయ్యడంలేదనీ, తమ ఉనికికోసం, స్వాతంత్ర్యంకోసం ఆ యుద్ధం జరుగుతోందనీ దానికి ఎంత మూల్యం అయినా చెల్లించి తీరవలసిందేనని సాదత్ ప్రసంగిస్తూ చెప్పాడు.

పట్టాల పంపిణీ

కాంచీపురం, మే 16

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ భూమి లేని పేదలకు 42 వేల పట్టాలను అందజేశాడు.

చెంగల్పట్టుజిల్లాలో 55 వేల మందికి పట్టాలను అందచేయటం జరిగిందని యీ సందర్భంగా ఆయన చెప్పాడు.

పోలీసు అధికార్ల లంచగొండితనం

న్యూఢిల్లీ, మే 16

బాగా లంచాలు గుంజడానికి వీలున్న పోలీస్ స్టేషన్లలో తమని నియమించమని కోరుకుంటూ ఢిల్లీలోని పోలీసు అధికార్లు తమపై అధికారులకు రు. 10 వేల నుంచి 30 వేలదాకా లంచాలు ముట్ట చెపుతున్నారని తెలుపుతూ ఈ రోజు న్యూఢిల్లీలోని ఒక ప్రముఖ పత్రిక ఒక వ్యాసం ప్రచురించింది.

వ్యాపార కేంద్రాలున్న ప్రాంతాల్లో ముఖ్యంగా వర్తకం ఢిల్లీలోనూ, పాత ఢిల్లీలోనూ ఉన్న పోలీస్ స్టేషన్లలో నియమిస్తే పోలీసు అధికారులు పెద్ద పెద్ద మొత్తాలను తమపై అధికార్లకు సమర్పించుకుంటున్నారని ఆ పత్రిక ప్రచురించింది.

పత్రికలోని వ్యాసంపై ఉన్నత పోలీసు అధికార్ల నుంచి ఇప్పటికింకా ఎలాంటి వ్యాఖ్యానాలు వెలువడలేదు

ఆ వ్యాసం ప్రచురించిన పత్రిక పేరు "హిందుస్తాన్ టైమ్స్".

కాంగ్రెస్ సమావేశంలో గందరగోళం

జైపూర్, మే 16

ఈ రోజు ఉదయం ఇక్కడ రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ సభ్యులు సమావేశమై రాజకీయ తీర్మానంపై చర్చలు జరుపుతున్న సమయంలో పెక్కుమంది సభ్యులు లేచి కేకలు వేయడంతో సభలో తీవ్రగందరగోళం బయలుదేరింది.

ఒకదశలో హోంమంత్రి శ్రీ దామోదర్ లాల్ వ్యాస్ లేచి, రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడానికి తమకు స్వేచ్ఛ ఇవ్వకపోతే తాము రాజీనామా చేస్తామని హెచ్చరించాడు.

అప్పుడు కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ చుత్తన్‌లాల్ హోం మంత్రి నుద్దేశించి మొన్న మధ్యంతర ఎన్నికలలో నువ్వు నాకు వ్యతిరేకంగా ప్రచారం చేశావంటూ ఆరోపించాడు.

ప్రభుత్వ విధానాలలో విరక్తుత్వమూ, అవినీతి, ఇందుప్రీతి, అక్రమపక్షపాతం వగైరా దుష్టలక్షణాలు పేరుకపోయి వున్నాయని పెక్కుమంది సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఫ్యాక్టరీ భవనం కూలి 20 మంది మృతి

న్యూఢిల్లీ, మే 16

ఇక్కడకు సమీపంలో ఈరోజుఒకఫ్యాక్టరీ భవనం కూలిపోయిన సందర్భంగా 20మందికి పైగా కార్మికులు మరణించినట్లు తెలియవచ్చింది.

ఇక్కడకు 20 కిలోమీటర్ల దూరంలో బాదర్‌పూర్ వద్ద ఈ ప్రమాదం జరిగింది.

బొగ్గుగనుల యజమానుల బూటక ప్రచారం

న్యూఢిల్లీ, మే 17

1969 - 70 సంవత్సరంలో ప్రయివేటు రంగంలోని బొగ్గుగనుల కంపెనీలకు అధికంగా లాభాలు వచ్చాయి.

తాము సంక్షోభ పరిస్థితులలో వున్నామని యీ బొగ్గుగనుల యజమానులుచేసే ప్రచారం బందారం యేమిటో యీ లాభాలచూస్తే సరిపోతుంది.

1969-70 లో యీ కంపెనీల లాభాలు 31.4 శాతానికి పెరిగాయని మే 9 న "ఎకనామిక్ టైమ్స్" పత్రిక వ్రాసింది.

అమ్మకం, నికర ఆదాయం కూడా బాగా పెరిగాయి.

వేతనాలు, జీతాలు బాగా తగ్గిపోయాయి. ఉత్పత్తి విలువ దామాషా చూస్తే యివి బాగా తగ్గిపోయాయి.

1969 లో వేతనాలు, జీతాలు, ఉత్పత్తి విలువలో 51.7 శాతం కాగా, 1970లో యిది 79 శాతానికి పడిపోయింది.

సంక్షేమ కార్యక్రమాల మీద చేసే వ్యయం గూడా 5.3 శాతంలో నుండి 4.9 శాతానికి పడిపోయింది.

లాభాలు 1969 లో 2.1 శాతం వుండగా 1970 లో 3.5 శాతం వుంది

కార్మికుల ఉత్పాదక శక్తివల్ల గాక, బొగ్గు ధర పెరిగినందువల్ల అధికంగా లాభాలు వచ్చినట్లు యీ కంపెనీల యజమానులు వాదిస్తున్నారు.

బొగ్గుగనులలో కార్మికుల ఉత్పాదక శక్తి గణనీయంగా పెరుగుతున్నదని ధన్‌బాద్ వద్దవున్న గనుల డైరెక్టర్ జనరల్ తయారుచేసిన వివరాలద్వారా తెలుస్తున్నది.

1970లో కూడా యిలాగే వుంది.

బొగ్గుమీద యజమానులు చెల్లించవలసిన రాయల్టీ పన్నులు 13 కోట్ల రూపాయలు వుంది.

సింహళ ఉగ్రవాదుల స్థావరాలపై బాంబుదాడులు

కొలంబో, మే 16

అడవులతో నిండివున్న కొండ ప్రాంతాలలోని ఉగ్రవాదుల స్థావరాలపై బాంబు దాడులు జరపవలసిందిగా సింహళ ప్రభుత్వం నేడు ఉత్తరువు చేసింది.

వాయువ్యప్రాంతంలోని కురునెగల జిల్లాలోను, ఉత్తర మధ్య రాష్ట్రంలోని అనూరాధపురాలోను వున్న ఉగ్రవాదుల స్థావరాలపైన ప్రభుత్వ విమానదళాలు బాంబు దాడులు జరిపాయి. ఈ జిల్లాల్లోనే ఉగ్రవాదులకు రెండు బలమైన స్థావరాలు వున్నాయి.

అనూరాధ పురాలోవున్న ఉగ్రవాదు స్థావరాన్ని భద్రతాదళాలు స్వాధీనం చేసుకున్నట్లు అక్కడ ఒక రేడియో, ఎక్కువగా ఆయుధాలు, మందుగుండు సామాగ్రి, ఆహార పదార్థాలు ఎట్టుబడినట్లు సింహళ రేడియో కేంద్రం ప్రసారం చేసింది.

63 మంది ఉగ్రవాదులను అరెస్టు చేసినట్లు, మరో 60 మంది లొంగిపోయినట్లు తెలిసింది.

జనాదవైకుట్‌మిన్ తిరుగుబాటు నాయకుడు రోహనా విజేవీరా డిసైన్ చేయండి నేటికి రెండు నెలలు పూర్తయింది.

సింహళంలో గత మార్చి 16 వ తేదీన ప్రధాని సిరిమావో బండారునాయకే యిచ్చే అత్యవసర పరిస్థితి ప్రకటించగానే, విజేవీరా అరెస్టయ్యాడు.

అత్యవసర పరిస్థితి ప్రకటించినతర్వాత యింతవరకు సుమారు 19 వేల మందిని పోలీసులు అరెస్టు చేశారు.

తమిళనాడులో మద్యనిషేధం రద్దు సమస్య

కొడైకెనాల్, మే 16

తమిళనాడులో మద్యనిషేధాన్ని రద్దుచేసే సమస్యపై రాష్ట్ర బడ్జెట్ సమావేశంలోగా ఒక నిర్ణయాన్ని తీసుకోవటం జరగగలదని విద్యామంత్రి శ్రీ నెడుంజెళియన్ నేడిక్కడ చెప్పాడు.

శ్రీ నెడుంజెళియన్ అధికారంలో వున్న డి. యం. కె పార్టీ కార్యదర్శిగూడ, మద్యనిషేధ రద్దు సమస్యను పార్టీ కార్యవర్గానికి తిరిగి నివేదించవలసిన అవసరత లేదన్నాడు మంత్రివర్గమే యీ విషయమై ఒక నిర్ణయం తీసుకోవాలన్నాడు.

మలేషియాకు చైనా వాణిజ్య ప్రతినిధులు

హాంకాంగ్, మే 17

మలేషియా పర్యటనకు చైనా వాణిజ్య ప్రతినిధి వర్గాన్ని పంపవలసిందిగా కోరుతూ మలేషియా ప్రభుత్వం అందచేసిన ఆహ్వానాన్ని చైనా ఆమోదించినట్లు చైనా వార్తా సంస్థ నేడు తెలిపింది

చైనాకు తొలిసారిగావెళ్ళి మలేషియా వాణిజ్యప్రతినిధివర్గం చైనా ప్రతినిధివర్గాన్ని తమ దేశానికి పంపవలసిందిగా ఆహ్వానించింది. మలేషియా వాణిజ్యమండలి అధ్యక్షుడు పెంకూ రజాలీ నాయకత్వాన యిటీవల మలేషియా ప్రతినిధివర్గం చైనా వెళ్ళింది.

కొడైకెనాల్ అభివృద్ధికి బృహత్పథకం

కొడైకెనాల్, మే 16

మొదటి తరగతి హిల్‌స్టేషన్‌గా కొడైకెనాల్‌ను అభివృద్ధి పరచేందుకు తమిళనాడు ప్రభుత్వం ఒక మాస్టర్ ప్లానును రూపొందిస్తున్నది.

తమిళనాడు విద్యామంత్రి శ్రీ వి. ఆర్. నెడుంజెళియన్ యీ విషయాన్ని నేడిక్కడ వెల్లడించారు.

పర్యాటకులకు మరిన్ని సౌకర్యాలు కలుగచేసి, విశేషంగా ఆకర్షించేందుకు ఈ పథకాన్ని రూపొందించటం జరుగుతున్నది. దశలవారీగా 15 సంవత్సరాలలో ఈ పథకాన్ని అమలుపరుస్తారు.

టూరిజమ్, రెవెన్యూ, పబ్లిక్ వర్క్సు అధికారులు ఎదకానికి తుదిరూపు యిచ్చిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సంప్రదిస్తున్నది

పెద్ద పెద్ద సమావేశాలను నిర్వహించేందుకు వీలుగా హాల్సును, తగినన్ని రెస్టుహౌసులను నిర్మిస్తే పూటీలో జరుగుతున్న సమావేశాలను కొడైకెనాల్‌లో జరప వచ్చని శ్రీ నెడుంజెళియన్ అన్నాడు.

కొడైకెనాల్‌లో ప్రస్తుతం విద్యుత్, నీరు తగినంతగా సరఫరా గావటంలేదని ఆయన చెప్పాడు.

రేపే విడుదల!
లక్ష్మీ దేవీ చిత్ర వారి
రైతుబిడ్డ
దర్శకత్వం: బి.వి. సుబ్బారావు
నిర్మాత: కోట్ల వెంకట్రామయ్య
నిర్మాణ: మేడా వెంకట రమణమూర్తి

ఈదిగువ కేంద్రములలో

ఉదయం 8-55 ని.ల. ఆటలతో ప్రారంభం

1.	శ్రీ దుర్గాకళామందిరం	....	విజయవాడ
2.	రమాపిక్చర్ ప్యాలెస్	....	అమలాపురం
3.	రాయల్ టాకీస్	....	తణుకు
4.	విజయటాకీస్	....	తాడేపల్లిగూడెం
5.	శరత్ టాకీస్	....	గుడివాడ
6.	సత్యన్నారాయణటాకీస్	....	భీమవరం
7.	నాజ్ థియేటర్	....	చీరాల
8.	సీతారాంపిక్చర్ ప్యాలెస్	....	ఒంగోలు
9.	శేష్ మహల్	....	నెల్లూరు
10.	బృందావన్ టాకీస్	....	మచిలీపట్నం
11.	స్వరాజ్ టాకీస్	....	తెనాలి
12.	నాజ్ థియేటర్	....	గుంటూరు
13.	వెంకట్రామటాకీస్	....	ఏలూరు
14.	అశోక్ మహల్	....	రాజమండ్రి
15.	థియేటర్ కల్పన	....	కాకినాడ
16.	రామకృష్ణపిక్చర్ ప్యాలెస్	....	అనకాపల్లి
17.	సరస్వతీ పిక్చర్ ప్యాలెస్	....	విశాఖపట్నం
18.	కల్పన థియేటర్	....	విజయనగరం
19.	రామకృష్ణ థియేటర్	....	శ్రీకాకుళం
20.	సాయిబాబా టాకీస్	....	కర్నూలు
21.	సాయిబాబా మూవీలాండ్	....	కడప
22.	శ్రీ గురునాథ్ టాకీస్	....	చిత్తూరు
23.	శ్రీ కంఠంటాకీస్	....	అనంతపూర్
24.	వళణిపిక్చర్ ప్యాలెస్	....	తిరుపతి
25.	సంగం	....	బళ్ళారి
26.	వెంకటేశ (ఎ. సి.)	....	హైదరాబాద్
27.	అప్సర		
28.	చిత్రాణిటాకీస్	....	సికింద్రాబాద్
29.	రమాటాకీస్	....	వరంగల్
30.	వెంకటలక్ష్మి టాకీస్	....	ఖమ్మం
31.	పిక్చర్ ప్యాలెస్	....	నిజామాబాద్

పంపిణీదారులు: ఆంధ్ర: విజయా కంబైన్సు
నైడూ: బలరామ్ పిక్చర్స్ - నైజాం: శ్రీదేవీనాథ్ ఆర్ట్ పిక్చర్స్

తెలుగులో
కొత్త సోవియట్ పుస్తకాలు

			పేజీలు	రు. పై.
1.	చిన్నారి చిరుతలు	—ఎ. లప్తేవ్	24	0-70
2.	మొనలి కాజేసిన మార్యుడు	—వి. చుకవస్కీ	24	0-50
3.	కొమ్ముల గొర్రెపిల్ల	—ఎస్. హెచ్. —బెసనోవ్	24	0-80
4.	హనీకేక్స్ పెడతానూ తాయం పెడతానూ	—తాత్యానామ్రినా	24	1-00
5.	నిత్య జీవితంలో బౌతిక శాస్త్రం భాగం 2	—వై. పెరల్‌మన్	294	3-70
6.	అమ్మ	—మాక్సింగోర్కీ	391	3-00
7.	నీలం నోట్‌బుక్	—ఇ. కటకేవిచ్	188	2-50
8.	సామ్రాజ్యవాదము-సోషలిజంలో ఓలిక	—లెనిన్	24	0-30
9.	కమ్యూనిస్టు ప్రణాళిక	—కార్ల్ మార్క్స్ & ఫ్రెడరిక్ ఏంగిల్సు	94	0-30
10.	చిన్నారి కోడిపుంజు బంగారు మేనిగౌను	—ఎ. వి. టాల్‌స్టాయి	24	0-60
11.	అతివాద బాల్య చాపల్యము పెటీబూర్జువా మనస్తత్వము	—వి. ఐ. లెనిన్	30	0-60
12.	వేర్వేరు చక్రాలు	—వి. సుతియేవ్	24	0-50

★

పోస్టేజీ అదనం

ప్రతులకు:

విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడు :: విజయవాడ-2
విశాలాంధ్రబుక్ హౌస్
సుల్తాన్‌బజార్ :: హైదరాబాద్

ADMARK

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమూరి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-1. R. No. 1138/57